

నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

బుధవారం 22-11-2023 పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం విజయనగరం శ్రీకాకుళం


## సింహాచలం కొండ దిగువకు మరో ఘాట్ రోడ్డు!

**భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రెండు ప్రత్యామ్నాయాలు సంబంధిత అధికారుల సమక్షంలో ప్రతిపాదనలు సుదీర్ఘంగా చర్చించిన జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్**



**విశాఖపట్టణం, నవంబర్ 21, మేజర్‌న్యూస్ :** సింహాచలం దేవస్థానం పైనుంచి కిందకు దిగేందుకు వీలుగా మరో ఘాట్ రోడ్డును నిర్మించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో మంగళవారం వీఎంఆర్‌డీఏ సమావేశపు మందిరంలో పలువురు అధికారులు దేవస్తానం మార్గంపై చర్చలు జరిపారు. పర్వదినాల్లో మిగతా 2లో

## రేపే భారత్ ఆస్ట్రేలియా టీ20 మ్యాచ్

**-పటిష్టమైన బందోబస్తు**
**-మ్యాచ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి**
**-ఆర్గనైజింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మల్లికార్జున, ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడి**




**విశాఖపట్నం, నవంబర్ 21, మేజర్‌న్యూస్ :**విశాఖలో గురువారం జరగ నున్న ఇండియా-ఆస్ట్రేలియా టీ-20 అంత ర్జాతీయా మ్యాచ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ మల్లికార్జున, సిటీ పోలీస్ కమిషనర్ రవిశంకర్, ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయ మ్యాచ్‌ను దృష్టిలో ఉంచుకొని మంగళవారం నగరంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆర్గనైజింగ్ మిగతా 2లో

# హార్బర్ భద్రత నిర్లక్ష్యంపై పోలీసులపై చర్యలు

**ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలన-పోర్టు నివేదిక అందిన వెంటనే పరిహారం**

**-బోటు కళాసీలకు జీవనోపాధికి భరోసా ఇచ్చిన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి**



**విశాఖపట్నం, నవంబర్ 21, మేజర్‌న్యూస్ :** ఫిషింగ్ హార్బర్‌లో ప్రమాద ఘటన స్థలాన్ని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి మంగళవారం సందర్శించారు.నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణిలతో కలిసి ఆయన హార్బర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని.. ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. పక్కనే డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్ ఉన్నా.. ప్రభుత్వ చర్యల వల్ల పెద్ద విపత్తు కాపాడగలిగామని చెప్పుకొచ్చారు. ఇన్సూరెన్స్‌తో సంబంధం లేకుండా సీఎం ఉదారంగా ఆలోచించి సహాయానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారన్నారు. గత ప్రభుత్వ హామీలు పూర్తి కాకపోవడంతో బోటు ఓనర్లలో అపోహలున్నాయని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం భరోసా ఇచ్చిందంటే.. వాటిని పూర్తి చేసి అండగా నిలబడతామని స్పష్టం చేశారు. పూర్తిగా నష్టపోయిన బోట్లకు 80 శాతం పరిహారం అందజేస్తామని ప్రకటించారు. బోటు కలాసిల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. పోర్టు అధికారులతో మాట్లాడి.. తక్షణమే మునిగిన బోట్లను తీయించి కార్యకలాపాలు కొనసాగేలా చూస్తామన్నారు. ప్రమాదం కారణాలపై రకరకాల వెర్షన్స్ వినిపిస్తున్నాయని, పోలీసులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారన్నారు. ప్రమాదం వెనుక కుట్ర, ఆకతాయితనం ఉన్నా క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిషింగ్ హార్బర్‌లో భద్రతా చర్యలు పెంపొందించాలని సీపీతో మాట్లాడామని.. సీసీ కెమెరాలు పనిచేయకుండా ఎందుకు తాత్సరం చేస్తున్నారో ఎంక్వైరీ చేయాలని ఆదేశించామన్నారు. ఫిషింగ్ హార్బర్ భద్రతలో పోలీసు నిర్లక్ష్యంపైనా చర్యలు తీసుకోవాలని సీపీతో చెప్పినట్లు వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. నగర మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో బోట్లు ను కోల్పోయిన బాధితులను వైయస్సార్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, బాధితులు ఆందోళన చెందాల్సిన పనిలేదని గత ప్రభుత్వం కాలంలో హుదూద్, తిత్లి లాంటి సంఘటన వలన చాలావరకు హార్బర్‌లోని బోట్లు దెబ్బతిన్నాయని అప్పటి ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటామని నటించి నష్టపరిహారం ప్రకటించిదని, కానీ నష్టపరిహారాన్ని మిగతా 2లో

# బీసీలకు ప్రతినిధి అని చెప్పుకోవడానికి మాకు సిగ్గేస్తోంది..

**మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే.. తడాఖా చూపుతాం- పద్ధతి మార్చుకోకపోతే రాజకీయ సన్యాసం తప్పదు-ఎంపీ సత్యవతిపై బీసీ నాయకుల ధ్వజం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణతాల అప్పలరాజు**



అనకాపల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్ ప్రతినిధి: బీసీ సంఘాల ఓట్లతో గెలిచి, బీసీ నాయకులను విస్మరించిన మహోన్నతమైన వ్యక్తి అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణతాల అప్పలరాజు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎంపి బీసీలకు ప్రతినిధి అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉందని, మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే తడాఖా చూపుతామని హెచ్చరించారు. వివిధ జిల్లాల నుంచి అనకాపల్లి విచ్చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం ఎంపీని కలవడానికి తన స్వగృహానికి వెళ్లామని అన్నారు. వీరిలో ప్రధానంగా130 కులాలకు నాయకత్వం వహిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు, జాతీయ కన్వీనర్ వై. నాగేశ్వరరావు, రాష్ట్రంలో వివిధ జిల్లాల అధ్యక్షులుతో కలిసి డిసెంబర్ 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ బిసి రాజ్యాధికారం కోసం జరుగునున్న రథయాత్రలో భాగంగా అన్ని పార్టీలలో ఉన్న బీసీ నాయకులను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించుటకై బీసీ నాయకులు మన అనకాపల్లి రావడం జరిగిందని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణతాల అప్పలరాజు ఆధ్వర్యంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు సత్యవతికి ఆహ్వానించడానికి వెళ్ళినప్పుడు, ఒక బీసీ మహిళ అయి ఉండి, సుదీర్ఘ ప్రాంతాలు నుంచి విచ్చేసిన బీసీ నాయకులను కలవక పోగా, కనీస గౌరవం లేకుండా, రెండు గంటల సమయాన్ని ఆమె వృధా చేసారని ఆరోపించారు. విసుకు చెందిన బిసి సంక్షేమ సంఘం నాయకులు అక్కడి నుంచి వెను తిరగడం ఎంత అవమానకరమని, సాటి బీసీ మహిళా అయి ఉండి జాతీయ స్థాయి సంఘం నాయకులను ఇంత చులకనగా చూడడం హేయమైన చర్యని అన్నారు . ఎంపీ సత్యవతి బీసీ అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉంది అని అన్నారు. ఇటువంటి వ్యవహార శైలి ఉన్న సత్యవతమ్మకి బీసీ ఓట్ల వద్దనుకున్నారో ఏమో తెలియదు గానీ, రానున్న ఎన్నికల్లో బీసీలు సరైన బుద్ధి చెప్పి తీరుతారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈమె గతంలో కూడా తోటి నాయకులతో, అధికారులతో, పోలీస్ శాఖతో, వీడియో వాళ్లతో కూడా ఇదే పందాలో ఆవిడ వ్యవహరించినట్లు సమాచారం ఉందని ఇది సరైన పద్ధతి కాదని, పద్ధతి మార్చుకోవాలని మిగతా 2లో

## 'దక్షిణం'లో సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలి



**విశాఖట్నం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖ దక్షిణ నియోజకవర్గంలో బుధవారం జరిగే సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి దక్షిణ నియోజకవర్గ ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఎండాడ, లా కాలేజీ రోడ్డులో వున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన దక్షిణ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర బుధవారం దక్షిణ నియోజకవర్గంలో జరుగుతుందని, ఈ యాత్రలో నాయకులందరూ కలిసి సమిష్టిగా విజయవంతం చేయాలని కోరారు. రేపు మధ్యాహ్నం డైమండ్ పార్కు జంక్షన్ దగ్గర ప్రారంభమై మనోరమ థియేటర్, రైతు బజార్, జగదాంబ, టౌన్ కొత్త రోడ్లు మీదుగా సాగే బస్సు యాత్రను పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

**-మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్**
**-ఆక్వా లాబ్‌ను ప్రారంభించిన కలెక్టర్ లాఠకర్ -**
**రూ.58 లక్షలు విలువ చేసే వాహనాలు పంపిణీ**



**శ్రీకాకుళం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల ఆర్థిక, జీవన స్థితిగతులు పూర్తిగా మెరుగుపడాలని ఈ 54 నెలలలో జగనన్న ప్రభుత్వం వారి కోసం రూ.4,486 కోట్లు ఖర్చు చేసిందని మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని అమరావతి నుంచి సీఎం ప్రారంభించగా, శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ దాస్ మాట్లాడుతూ విశాఖ హార్బర్ లో అగ్నిప్రమాద కారణంగా 33 బోట్లు కాలిపోయిన సంఘటనలో మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి వెంటనే స్పందించి 80 శాతం నష్టపరిహారాన్ని చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. మత్స్యకార భరోసా సాయం కింద రూ.10 వేలు, డీజిల్ సబ్సిడీ లీటర్ కు రూ.9, వేట చేస్తూ మరణిస్తే రూ.10 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని అన్నారు. మూలపాడు పోర్టు, బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంతో జిల్లాలోని మత్స్యకారులకు ఎంతో మేలు కలుగుతుందని కృష్ణ దాస్ చెప్పారు. రూ.11వేల కోట్లతో రాష్ట్రంలో వివిధ పోర్టుల నిర్మాణం జరుగుతున్నదని, అవి పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం పూర్తిగా మారుతుందన్నారు.

ఆక్వా ల్యాబ్ ప్రారంభించిన కలెక్టర్ :

కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద రూ. 35 లక్షల విలువచేసే మొబైల్ ఆక్వా ల్యాబ్, రూ. 14 లక్షల రాయితీతో, 13.29 లక్షల విలువ చేసే చేపల సీడ్ రవాణా వాహనం, రూ. 8లక్షల రాయితీతో, రూ. 10 లక్షల విలువచేసే మిగతా 2లో

# రెండు నెలలపాటు జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

**లజిల్లాలో ఆరు ప్రచార వాహనాల ద్వారా నిర్వహణ-యాత్రలో భాగంగా అర్హులైన వారికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లుయిూ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి -కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి రోహిత్ మాథుర్**



విజయనగరం బ్యూరో, నవంబర్ 21, మేజర్‌న్యూస్: సమాజంలోని వివిధ వర్గాల వారికోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలను అర్హులైన వారికి చేర్చడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ సంయుక్త కార్యదర్శి రోహిత్ మాథుర్ చెప్పారు. నవంబరు మూడో వారంలో జిల్లాలో యీ యాత్ర ప్రారంభమై రెండు నెలలపాటు జనవరి 26వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ యాత్ర నిర్వహణకోసం జిల్లా ప్రభరీ అధికారిగా నియమితులైన కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో యీ యాత్ర నిర్వహణలో భాగస్వాములైన అధికారుల కమిటీతో సమావేశమయ్యారు. కేంద్ర పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా చైతన్య పరచడం, అర్హులై వుండి యీ పథకాలు పొందలేని వారిని గ్రామాల్లో జరిగే యాత్ర సందర్భంగా గుర్తించి వారికి ఆయా పథకాల ప్రయోజనాలు అందేలా చూడటం కార్యక్రమ ముఖ్యోద్దేశ్యమని చెప్పారు. అర్హులైన వారికి అవసరమైన డాక్యుమెంట్లు లేని పక్షంలో వాటిని సమకూర్చి పథకాలు మంజూరు చేయడంలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి, జిల్లా యంత్రాంగం నుంచి యీ యాత్ర నిర్వహణకు పూర్తి సహకారం మిగతా 2లో

## రక్తహీనతను నివారించాలి

**కౌమార బాలికలందరికీ హీమోగ్లోబిన్ పరీక్షలు-రిఫరల్ కేసులకు నెలాఖరులోగా వైద్యం అందాలి-జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి-వైద్యాధికారులతో సమీక్షా సమావేశం**



**విజయనగరం బ్యూరో, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** రక్త హీనతను నివారించేందుకు కృషి చేయాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. పదిహేను రోజుల్లోగా కౌమార బాలికలందరికీ హీమోగ్లోబిన్ రక్త పరీక్షలను పూర్తి చేసి, హీమోగ్లోబిన్ శాతాన్ని నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులను అందించాలని ఆదేశించారు. జగనన్న మిగతా 2లో

## కరుణించిన దేవునికి చెల్లించిన మొక్కులు



**పార్వతీపురం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఏపీ హైకోర్టులో స్కిల్ స్కామ్ కేసులో రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడం శుభపరిణామణి మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, పార్వతీపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర లు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. తమ నేత ఎప్పటికైనా నిర్దోషిగా పూర్తిస్థాయిలో బయటపడటం ఖాయం అన్నదానికి ఇది మొదటి అడుగని అన్నారు. మంగళవారం ఉదయం నియోజకవర్గ కేంద్రంలో బైపాస్ రోడ్డు నందు గల సాయిబాబా మందిరంలో గతంలో చంద్రబాబుకు న్యాయం మిగతా 2లో

## సింహాచలం కొండ దిగువకు
# మరో ఘాట్ రోడ్డు!

(మొదటి పేజీ తరువాయి)

భక్తుల రాక పోకలు, వాహనాల రద్దీని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఘాటీ రోడ్డు వేసేందుకు సింహాచలం దేవస్థానం అధికారులు రెండు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అలాగే తొలిపావంచ నుంచి కొండపైకి ప్రస్తుతం ఉన్న రహదారిని దశావ తారం జంక్షన్ నుంచి 2.5 కి.మి. మేర విస్తరించేందుకు ప్రణాళికలు రచించారు. ఈ మేరకు వాటి సాధ్యాసాధ్యాలపై వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ స్థానిక వీఎం ఆర్డీఏ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న రహదారుల కెపాసిటీ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని తీసుకో బోయే చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఆర్ అండ్ బి, పోలీసు, దేవ స్థానం, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొని వారి సలహాలు, సూచనలు అందజేశారు. భవిష్యత్తు అవసరాలను, ప్రధానంగా గిరి ప్రదక్షిణ, చందనోత్సవం వంటి పర్వదినాల్లో భక్తులు, వాహనాల రాకపోకలను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

సింహాచలం దేవస్థానం కొండ నుంచి కిందకు దిగేందుకు రెండు ప్రత్యామ్నాయాలను చూపుతూ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటి వివరాలిలా ఉన్నాయి.

1. కొండపై ఉన్న టీవీ టవర్ నుంచి బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో పాత గోశాల వైపు దిగేలా 6 కి.మీ. మేర ఒక రోడ్డును ప్రతిపాదించారు.

2. కొండ పైభాగంలోని ఎత్తు రోడ్డు నుంచి 4.5 కి.మీ. మేర బి.ఆర్.టి.ఎస్. రహదారిలో దిగేలా కృష్ణాపురం గోశాల (సూర్యనారాయణ దేవాలయం) వైపు మరొక రహదారిని దేవస్థానం అధికారులు ప్రతిపాదించారు.

3. తొలిపావంచ నుంచి ప్రస్తుతం ఉన్నరహదారిని దశావతారం జంక్షన్ నుంచి పైవరకు 2.5 కి.మీ. మేర విస్తరించేందుకు ప్రతిపాదన చేశారు.

**మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించండి**

అదనపు రహదారిని ఏర్పాటు చేయటంతో పాటు సింహాచలం దేవస్థానంపై మౌలిక వసతులను కూడా కల్పించాలని, 25 నుంచి 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సమావేశంలో

## హార్బర్ భద్రత నిర్లక్ష్యంపై పోలీసులపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

అందించలేదని తెలిపారు. జగనన్న ప్రభుత్వం మాట ఇస్తే మడమ తిప్పదని ప్రమాదంలో కాలిపోయిన బోట్ల యాజమాన్లకు పూర్తిస్థాయిలో జగనన్న ప్రభుత్వం ఆదుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలో కార్పొరేటర్లు చెన్న జానకిరామ్, విల్లూరి భాస్కరరావు, తోట పద్మావతి, శ్రీవత్సల, కొండా రాజీవ్, ఫిఫెన్స్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

బోటు బాధితులను పరామర్శించిన జీవీఎల్ :

విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాద సంఘటనా స్థలాన్ని బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్బర్‌లో అగ్ని ప్రమాదం ఇంత భారీ స్థాయిలో జరుగడం దారుణమన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం 33 బోట్లుగా నిర్థారించారు కానీ ఇంకా ఉన్నట్టు అంచనా ఉందని కేంద్ర మంత్రి రూపాలాతో చెప్పానన్నారు. నష్టపోయిన మత్స్యకారులకు న్యాయం చేస్తానని హామీనిచ్చారు. వారి తరపున, కేంద్ర ప్రభుత్వం తరపున ఆయనే స్వయంగా నన్ను పంపారు. కేంద్రశాఖకు ఈ రోజు నష్ట అంచనా నివేదిక పంపనున్నామన్నారు. ప్రమాదానికి గల కారణమేంటో పోలీసులు తెలుసుకోలేకపోయారన్నారు.

## రేపే భారత్ ఆస్ట్రేలియా టీ20 మ్యాచ్

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ ఆఖరి సమావేశం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగుల సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని వాహనాలను దారి మళ్లిస్తామని ఇందుకోసం ప్రత్యేకంగా డీఎస్పీ స్థాయి అధికారులను నియమించామని సీపీ రవిశంకర్ పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పలు జంక్షన్లలో ప్రత్యేకంగా సిబ్బంది ఉంటారని అన్నారు. మ్యాచ్ చూసేందుకు స్టేడియంకు వచ్చే వారిని సకాలంలో స్టేడియంలోకి వెళ్లేలా పోలీసులు సహకరించాలని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి సూచించారు. ఫుడ్‌స్టాళ్లలో నిర్దేశించిన ధరలకే విక్రయించే విధంగా ప్రతీస్టాల్ వద్ద సిబ్బంది ఉండేలా ఏర్పాటు చేస్తామని జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. స్టేడియం వద్ద ఆరు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచడంతో పాటు డాక్టర్ల బృందం, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని డాక్టర్ సుధాకర్ వెల్లడించారు. సమావేశంలో డీసీపీ శ్రీనివాసరావు, ఏసీఏ జాయింట్ సెక్రెటరీ ఎ. రాకేశ్, ట్రెజరర్ ఎ.వి.చలం, సీఈవో ఎం.వి.శివారెడ్డి, సీఎఫ్‌వో ఎం.నవీన్‌కుమార్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్లు కె.వి.పురుషోత్తం రావు, ప్రసన్నకుమార్, ఎన్.గీత, వీడీసీఏ ప్రెసిడెంట్ పి.విష్ణుకుమార్ రాజు, వీడీసీఏ జాయింట్ సెక్రెటరీలు జె.కె.ఎం.రాజు, ఎ.పి.నాయుడు, సీపీరెడ్డి, ఏసీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ప్రతినిధి అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉంది

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు . నాయకులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, ఇటువంటి పరిస్థితి ఎదురైతే, సాధారణ కార్యకర్త పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలి అని అన్నారు. ప్రజలు కూడా ఇటువంటి నాయకులు వద్దనుకొనే ఆలోచన చేయాలని అన్నారు . ఈ ఐదు సంవత్సరాలలో ఆవిడ ఏమి చేయలేనప్పటికీ ఒక బీసీ మహిళగా ఎప్పుడు గౌరవి స్తూనే ఉన్నామని, రాజకీయ రంగంలో ఉన్న ఇటువంటి మేధావి వర్గానికి చెందినవారు, ఇటువంటి తప్పుడు పనులు చేయకుండా ఉంటారని భావిస్తున్నా మ న్నారు. పదవి అన్నది ఊరేగే పల్లకి కాదు అని ఐదు సంవత్సరాలు మాత్రమే ఉంటుందనే సంగతి మన ఎంపీ గుర్తుపెట్టుకుంటే చాలా మంచిది అని, పద్ధతి మార్చుకోకపోతే రాజకీయ సన్యాసం తప్పదు అని అప్పలరాజు హితవు పలికారు.

## 'దక్షిణం'లో సామాజిక సాధికార యాత్రను..



(మొదటి పేజీ తరువాయి)

పాల్గొనాలని,అనంతరం సీహార్స్ జంక్షన్ వద్ద జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, దక్షిణ నియోజకవర్గ పరిశీలకులు విసం రామకృష్ణ, ఉపాధ్యక్షులు దామ సుబ్బారావు, కార్యాలయ పర్యవేక్షకులు జీ రవి రెడ్డి, మాజీ శాసనసభ్యులు తైనాల విజయ్ కుమార్, ఎస్ ఏ రహిమాన్, పిన్నింటి వరలక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, ప్రధాన కార్యదర్శి నీలాపు వెంకటరమణారెడ్డి, దక్షిణ నియోజకవర్గం కార్పొరేటర్లు, ముఖ్య నాయుకులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఫిష్ కియోస్క్ 4లక్షల రాయితీతో లబ్ధిదారులకు కలెక్టర్ శ్రీకేష్ లాటకర్ ఈ సందర్భంగా పంపిణీ చేశారు. వీటిని సక్రమంగా వినియోగించు కొని మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాక్షించారు. మత్స్యకార భరోసా సహాయం కింద జిల్లాలో ఈ ఏడాది 15,281 మందికి రూ.10,000 చొప్పున రూ.1528.1 లక్షల సహాయాన్ని వారి వారి అకౌంట్లలోకి నేరుగా జమ చేస్తున్నామన్నారు. మొబైల్ ల్యాబ్ఈ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో వరప్రసాద్, పలువురు మత్స్యకార సంఘ నాయకులు కోన నర్సింగరావు, ఆఫ్కాబ్ డైరెక్టర్ బర్రి తోటమ్మ, మైలపల్లి పోలీసు, వైస్ ఎంపీపీ వంక రాజు, సొసైటీ అధ్యక్షులు సూరాడ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మత్స్యకార సంఘ నాయకులను శాలువాలు వేసి సత్కరించారు.

## రెండు నెలలపాటు జిల్లాలో
# వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

లభిస్తోందని, అందువల్ల జిల్లా అధికారులంతా యీ యాత్ర స్ఫూర్తిని అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు. పి.ఎం.ఉజ్జ్వల యోజన పథకం కింద జిల్లాలో ఇంకా అర్హులైన వారు మిగిలి వుంటే యీ యాత్రలో భాగంగా వంటగ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని హెచ్.పి.సి.ఎల్. అధికారి శ్రీహర్షను ఆదేశించారు. సంకల్పయాత్రలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున యీ పథకం కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు. జిల్లాలో యీ యాత్రకు చేసిన ఏర్పాట్లను కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి యీ కార్యక్రమానికి జిల్లా స్థాయి నోడల్ అధికారి, జెడ్పీ సిఇఓ కె.రాజ్‌కుమార్ ద్వారా తెలుసుకున్నారు.జిల్లాలో 17 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి 34 ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఒక కమిటీని నియమించారని, యీ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సంకల్పయాత్ర నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా నోడల్ అధికారి రాజ్‌కుమార్ వివరించారు. మండలస్థాయిలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో యీ యాత్ర నిర్వహించడం జరుగుతుందని, గ్రామ స్థాయిలోనూ యాత్ర నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. యాత్రలో భాగంగా ప్రచార రథం పర్యటనకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామని, ఆయా గ్రామాల్లో పర్యటించే సమయంలో వైద్య శిబిరాలు నిర్వహించడం, వివిధ పథకాల లబ్ధిదారులను సమావేశపరచి వారికి ఆయా పథకాలను ఎలా వినియోగించుకొని ప్రయోజనం పొందవచ్చో తెలియజేయడం, ఆయా కేంద్ర పథకాలు పొందలేని అర్హులైన వారు వుంటే వారికి పథకాలను మంజూరు చేయడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు.వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, జిల్లా అదనపు ఎస్పీ అస్మా సమావేశంలో పాల్గొన్నారు.అంతకుముందు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ సంయుక్త కార్యదర్శి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తో భేటీ అయ్యారు. జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రకు చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. యీ యాత్ర నిర్వహణకోసం ఇప్పటికే జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు.

## రక్తహీనతను నివారించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య సురక్ష రిఫరల్ కేసులు, గర్భిణులు, కౌమార బాలికల్లో రక్తహీనత తదితర అంశాలపై వైద్యారోగ్యశాఖ అధికారులు, వైద్యులు, ఎఎన్‌ఎంలు, ఇతర సిబ్బందితో కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ఈ నెలాఖరులోగా జగనన్న ఆరోగ్య సురక్ష రిఫరల్ కేసులన్నిటికీ వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. దీనిపై పిహెచ్‌సిల వారీగా సమీక్షించారు. కొన్ని పిహెచ్‌సిల పరిధిలో కనీసం 20 శాతం కేసులకు కూడా వైద్యం అందించకపోవడం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రిఫరల్ కేసుల్లో రోగులను తరలించే బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు. ప్రతీ రోగినీ సమీప సిహెచ్‌సి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లేదా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. వారి రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వైద్యం అందించిన తరువాత ఇకెవైసి నమోదు చేయాలన్నారు. రోగుల్లో భయాన్ని, అవగాహనా లోపాన్ని తొలగించి, వారికి నచ్చజెప్పి, మంచి వైద్యాన్ని అందించాలని చెప్పారు. జిల్లాలో మొత్తం 2,439 రిఫరల్ కేసులు నమోదు చేయగా, ఇప్పటివరకు 569 మందికి మాత్రమే వైద్యం అందిందని, మిగిలినవారికి కూడా మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. జెఎఎస్ రిఫరల్ కేసులకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయడమే కాకుండా, వారికి ఇతరత్రా ఏవిధమైన ఇబ్బందులూ రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని, దాని నివారణపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణులు, కౌమార బాలికలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి, హీమోగ్లోబిన్ పెంచడానికి అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని సూచించారు. ఐరన్, సుక్రోజ్ ఇంజక్షన్ల కోసం గర్భిణులను అవసరమైతే తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్‌లలో ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. గర్భిణులకు, బాలికలకు ఇస్తున్న ఐరన్ మాత్రలను వారు వినియోగించే విధంగా పర్యవేక్షించే బాధ్యత, ఆశా, ఏఎన్‌ఎంలపై ఉందన్నారు. వైద్యారోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సిబ్బంది పరస్పరం సమన్వయంతో కృషి చేసినప్పుడే జిల్లాలో రక్తహీనత నివారణ సాధ్యపడుతుందని, ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ గౌరీశంకర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ పిఎ రమణి తదితరులు పాల్గొన్నారు

## కరుణించిన దేవునికి చెల్లించిన మొక్కులు

(మొదటి పేజీ తరువాయి)

జరగాలని నిర్దోషిగా బయటపడాలని కోరుకుంటూ తెదేపా శ్రేణులు మొక్కిన విషయం పాఠకులకు విధితమే. అందుకుగాను సోమవారం ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మొక్కిన మొక్కులను మంగళవారం తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై ప్రభుత్వం కక్షపూరితంగా కేసులు బనాయించి అరెస్టు చేసి 53 రోజులపాటు జైలు జీవితాన్ని గడిపేలా కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలిచి మొదటి దశగా రెగ్యులర్ బెయిల్ మంజూరు అయిందని రానున్న రోజుల్లో నిర్దోషిత్వం బహిత్యపడి పూర్తిగా రిలీఫ్ పొందుతారు అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అధికార పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నాగాలు పండిన చివరికి నిజమే గెలిచిందని న్యాయం నిలబడిందని చరిత్రలో మరో రుజువైందని అన్నారు. ఆయన రాకతో పార్టీలో మరింత జోష్ పెరిగి ప్రతిపక్ష ఆగడాలను ప్రభుత్వ కుట్రలను ఎదుర్కొంటామని రానున్న ఎన్నికల్లో కూడా అధికార వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్పే విధంగా పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తామని అందులో భాగంగా తమ మిత్రపక్షం జనసేనతో కలిసి మరింత బలోపేతమై అధికారపక్షం కొమ్ములు విరుస్తామని శపథం పునారు. కరుణించిన దేవుడికి న్యాయం చేకూర్చిన న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సీతానగరం మండల పార్టీ అధ్యక్షులు కొల్లి తిరుపతిరావు జాగాన రవికుమార్, జిల్లా తెలుగుదేశం రైతు సంఘం అధ్యక్షులు వెంకట నాయుడు పూల సత్యనారాయణ, మాజీ కౌన్సిల్ సభ్యులు మంచి పల్లి సత్యనారాయణ డాక్టర్ శ్రీధర్ కార్యకర్తలు శ్రేణులు పాల్గొన్నారు.

## 10 వ వార్డు లో భవిష్యత్తుకు
## గ్యారెంటీ కరపత్రాల పంపిణీ



ఆరిలోవ, నవంబర్ 21, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని మంగళవారం వివేకానందనగర్లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో వార్డు అధక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జి, మద్దిల రాజేష్,బూత్ నెంబర్,66,కన్వీనర్,డి. నరేష్ కుమార్,బూత్ నెంబర్ 67,కన్వీనర్ సిహెచ్, అప్పలనాయుడు,బూత్ నెంబర్ 68, కె. వినోద్ కుమార్, తదితరులు పాల్గున్నారు.

# జీవో విడుదలపై హర్షం వ్యక్తం చేసిన అపుస్మా సంఘం

### జీవో విడుదలపై వేల పాఠశాలలకు మేలు



ఆరిలోవ, నవంబర్ 21, మేజర్ న్యూస్ : ప్రైవేట్ పాఠశాల గుర్తింపును మూడు సంవత్సరాలనుండి 8 సంవత్సరాలకు పెంచుటలో ప్రభుత్వం గతంలో విడుదల చేసిన జీవో నెంబర్ 38 లాగే మూడు సంవత్సరాల కు ముందు ఇచ్చిన వారికి 8 సంవత్సరాలు కు రెన్యువల్ ఆఫ్ రికగ్నైషన్ కొనసాగించడం, వచ్చే సంవత్సరంలోనికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 31 వరకు పొడిగించడం వంటి అంశాలపై విడుదల చేసిన జీవో నెం.90 వలన రాష్ట్రంలో వేల పాఠశాలకు మేలు చేకూరింది. పై జీవోలు విడుదల చేసి ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పై జీవోలను విడుదల చేయడంలో కృషిచేసిన ఎమ్మెల్సీ టి.కల్పలతా రెడ్డి, అపుస్మా అధ్యక్షులు, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ పి. చంద్రశేఖర్ రెడ్డి, అపుస్మా చీప్ ఏ. కృష్ణారెడ్డి కి అపుస్మా సంఘం రాష్ట్ర కోశాధికారి ఎమ్ .వి రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్. ఎస్. శ్రీనివాసరావు, ధన్యవాదాలు తెలియజేశారు.ల జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి జి.శేషగిరిరావు, సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు జీవోలు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# జగనే కావాలి అంటూ వైసీపీ నాయకుల ప్రచారం



పరవాడ నవంబర్ 21 మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ బాగుండాలంటే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ ఏ రావాలని అంటూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ పైలా వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ తెలిపారు మంగళవారం పార్టీ అధినాయకుల పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే రావాలంటూ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై చీపురుపల్లిలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ తో పాటు పరువు వైసిపి నాయకులు వాడచీపురుపల్లి సచివాలయా ల పరిధి లో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ అమర్చిన డిసిప్లే బోర్డు లను ఆవిష్కరించి, అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు జేసి యస్ మండల కన్వీనర్ వెన్నెల సన్యాసి రావు ల తో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మంచిని, నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా పరోక్షంగా చేకూర్చిన మేలును వివరిస్తూ , అందుకే రాష్ట్రానికి జగనన్నే మరోసారి అవసరం అని , మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢ సంకల్పంతో జగనన్న రాష్ట్రంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రామాల్లో సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని చెప్పారు. చంద్రబాబు హయాంలో 2018-19లో రాష్ట్ర తలసరి ఆదాయం దేశవ్యాప్తంగా 17వ స్థానంలో ఉండగా జగనన్న వచ్చాక 2022-23 నాటికి 9వ స్థానానికి చేరిందన్నారు. ప్రజల సంక్షేమాన్ని కోరుతూ.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ ఎస్ చైర్మన్ బురద,రాజు వైసీపీ బు సరాజు,సచివాలయ కన్వీనర్లు కూండ్రపు తాతాజీ కుండ్రపు ఉమా మహేశ్వరి పంది ప్రసాద్ పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు,బండి ముత్యాలు, దశాయి రాము కుండ్రపుసోము నాయుడు వెలుగు ల సత్యనారాయణ, గెద్దం బాబూరావు పంచాయతీ సెక్రటరీ మురళి దర్ పట్నాయక్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గృహ సారదులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సొంతింటి కల జీవో సవరించాలని ఎమ్మెల్యేకు వినతి



గాజువాక, మేజర్ న్యూస్ :ఏళ్లతరబడి కలగానే ఉన్న జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపుపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవోను సవరించి అర్హులైన జర్నలిస్టుల ఇంటి కలను నిజం చేసే దిశగా కృషిచేయాలని కోరుతూ గాజువాక జర్నలిస్టులు స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కోరారు. మంగళవారం విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గాజువాక ప్రాంత జర్నలిస్టులు ఎమ్మెల్యే నివాసంలోఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నేతలు మాట్లాడుతూ దశాబ్దాల జర్నలిస్టుల ఆకాంక్షకు అనుగుణంగా ఇళ్ల స్థలాల ప్రక్రియలో తొలి అడుగు వేస్తూ జీవోను విడుదల చేయటం హర్షించదగ్గ విషయమని అయితే అందులోని అధికశాతం నిబంధనలు జర్నలిస్టుల ఆశలపై నీళ్లు జల్లేటట్లుగా ఉన్నాయని అన్నారు. ఆ జీవో నిబంధనల ప్రకారం రాష్ట్రంలో కనీసం 5 శాతం జర్నలిస్టులు కూడా లబ్ధిపొందే అవకాశం లేదని స్పష్టం చేశారు. నిత్యం సమాజసేవలో బాగస్వామ్యమవుతున్న జర్నలిస్టులు వ్యక్తిగత కుటుంబజీవితాలను త్యాగం చేస్తున్నారని అటువంటి జర్నలిస్టుల సేవలను గుర్తించి అత్యంత దయనీయంగా ఉన్న పాత్రికేయుల ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా నిబంధనలను సవరించాలని విజ్ఞప్తి చేసారు. జర్నలిస్టుల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చినవారిలో పాత్రికేయులు కొయిలాడ పరశురాం, మూలా గిరిబాబు,కృష్ణ,మూర్తి,, లీలాప్రసాద్ , శ్రీను,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని ఆణిముత్యం మా చంద్రన్న



భీమునిపట్నం, నవంబర్ 21,మేజర్ న్యూస్ : వైకాపా సైకో పెద్దల మైండ్ గేమ్ కు బుద్ధి వచ్చేవిధంగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టు సోమవారం స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి వెలువరిచిన తీర్పులో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపట్ల గంటా నూకరాజు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో భీమిలి గంటస్తంభం వద్ద చంద్రబాబుకు మద్దతు కార్యక్రమం ఏర్పాటు చేసారు. కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ చంద్రబాబుని రాజకీయంగా ఇబ్బందులకు గురిచేయాలన్న ఒకేఒక కారణంతో నాలుగుగోడ్ల మధ్య సైకోలు తీసుకున్న తప్పుడు నిర్ణయాలు కారణంగా 53 రోజులుగా రిమాండ్లో ఉండవలసిన వచ్చిందని అన్నారు. ఎవరినైనా అరెస్ట్ చేస్తే వారు చేసిన తప్పులు బయటకు వస్తాయని కానీ చంద్రబాబుని అరెస్ట్ చేయడం వలన ఆయన చేసిన అభివృద్ధి బయటకు వచ్చిందని అన్నారు. దానికి నిదర్శనం రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా, ఇతర దేశాల్లో కూడా విద్యావంతులు, మేధావులు, సాఫ్ట్ వేర్లు అన్ని వర్గాల ప్రజలు కూడా రోడ్లుమీదకు వచ్చి నిరసన తెలియజేశారని అన్నారు. ప్రపంచ దేశాలకు అర్థమయింది చంద్రబాబు కష్టం కానీ ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత పాలకులకు అర్థం కాలేదని వాపోయారు. ఏది ఏమైనా ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని పెద్దలు ఊరకనే చెప్పలేదని అది నేడు రుజువయిందని అన్నారు. రానున్న సుప్రీం కోర్టు తీర్పు కూడా నిర్దోషిగా చంద్రబాబు బయటకు వచ్చే అవకాశం ఉందని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, గండిబోయిన పోలిరాజు, రాజగిరి రమణ, కంచెర్ల కామేష్, పైడిపల్లి ఎల్లయ్యమ్మ,వియ్యపు పోతురాజు, కృష్ణారావు మాస్టర్ పుక్కళ్ళ అమ్మోరు, శంకర్, కొక్కిరి నూకరాజు, తెడ్డు సింహాద్రి, వాడమొదలు రాంబాబు, మట్టా కొండ, మట్టా దాసు, లక్ష్మణరావు, వాడమొదలు తవుడయ్య, అప్పికొండ నర్సింగరావు, అల్లిపిల్లి సతీష్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన భీమిలి గ్రంథాలయ వారోత్సవాలు



భీమునిపట్నం, నవంబర్ 21, మేజర్ న్యూస్ : స్థానిక గ్రేడ్ %×% శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎస్. మహేష్ ఆధ్వర్యంలో 56వ గ్రంథాలయ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు ఘనంగా జరిగాయి. మాజీ కౌన్సిలర్ మైల్లపల్లి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైట్ చాత్రోపాధ్యాయుడు త్రినాధరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్. ఆనందరావు, దత్తి ఈశ్వరరావు, లయన్ ఎమ్. వి. పార్వతీశం, పోల్లిపల్లి నర్సింగ రావు, పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమం ని ఉద్దేశించి డైట్ లెక్చరర్ తిరునాథరావు, మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానాలను ప్రసాదించే దేవాలయాలని అన్నారు. పిల్లలు చిన్నతనం నుండి రోజుకి 15 నిమిషాలైనా గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఈ వారం రోజులు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారి మహేష్ ముఖ్య అతిథులను ఘనంగా శాలువుతో సత్కరించారు. పోటీల్లో పాల్గొని ప్రతి విద్యార్థికి లయన్ ఎమ్. వి. భారతదేశం పార్వతీశం పంపిణీ చేస

# అంతర్గత అనుసంధాన రోడ్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం, నవంబర్ 21:- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2వ జోన్ పరిధిలోని బీచ్ రోడ్ల నుండి మారికవలస హైవే రోడ్ల వరకు ఉన్న అంతర్గత అనుసంధాన రోడ్లను జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ మంగళవారం జివిఎంసి ప్రధాన ఇంజనీర్ పి.రవికృష్ణ రాజు, విఎంఆర్ డిఎ పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు లతో కలసి పరిశీలించారు.ఈ పరిశీలనలో భాగంగా కమీషనర్ మాట్లాడుతూ, జివిఎంసి జోన్-2 పరిధిలో బీచ్ రోడ్ల నుండి హైవే రోడ్లకు అంతర్గత అనుసంధాన ప్రాంతాలలో వాహనాల రాకపోకలకు, ప్రజలు సంచరించుటకు అంతరాయం లేకుండా అనుసంధాన రోడ్లను అభివృద్ధి చేయు ప్రతిపాదనలలో భాగంలో రాజీవ్ నగర్, గొల్లల ఎండాడ, ఎండాడ, గీతం కాలేజీ, ఋషికొండ, స్వర్ణ భారతి నగర్, పనోరమ హిల్స్, ఐ.టి. సెజ్, విజ్ఞాన కాలేజీ, బావికొండ, హరిత అపార్ట్మెంట్స్, మిథిలాపురి కాలనీ రోడ్డు కొమ్మాది మీదుగా మారికవలస నుండి తిమ్మాపురం ప్రాంతాల్లోని అంతర్గత అనుసంధాన రోడ్లను పరిశీలిస్తూ ఆయా రోడ్లు మరమ్మతులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, మొదలైనవి కమీషనర్ పరిశీలించడమైనదన్నారు. పలు చోట్ల అనుసంధాన రోడ్లను వేయవలసి వుందని, కొన్ని రోడ్లను మరమ్మత్తులు చేయవలసి ఉందని అన్నారు. ఈ పరిశీలలో గొల్లల ఎండాడ రాజీవ్ నగర్ వద్ద రోడ్డుపై వ్యర్ధాలు అధికంగా వున్నందున పారిశుద్ధ్యం సరిగా నిర్వహించడం లేదని, వెంటనే పారిశుద్ధ కార్మికులుచే ఆ ప్రాంతాలను పరిశుభ్రపరచాలని జోనల్ కమీషనర్ కె.కనకమహాలక్ష్మిని కమీషనర్ ఆదేశించారు.ఈ పరిశీలనా కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ పి.రవికృష్ణ రాజు, విఎంఆర్ డిఎ పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27,28 తేదీలో విజయవాడలో జరిగే కార్మిక, రైతు మహా ధర్నాకు తరలిరండి.. సిఐటియు



**అచ్యుతాపురం నవంబర్ 21 మేజర్ న్యూస్:**.నవంబర్ 27,28 విజయవాడలో జరిగే కార్మిక, రైతు మహా ధర్నాకు తరలిరావాలని ఈరోజు అచ్యుతాపురంలో రైతు, కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అచ్చుతాపురం సిఐటియు కన్వీనర్ కే. సోమునాయుడు అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి. అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు, రైతులు, ప్రజలకు దేశానికి వ్యతిరేకమైన వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తుందని ఇటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుండి దింపడమే మార్గం అని కొత్తగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికరంలోకి వచ్చే ప్రభుత్వాలు కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అమలు చేయడానికి భయపడే స్థాయిలో కార్మిక, రైతు ఐక్య పోరాటాలు పెరగాలని ఈ నేపథ్యంలో విజయవాడలో జరిగే మహాధర్నాలో కార్మికులు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు రైతులు పోరాటానికి తలొగ్గి రైతు వ్యతిరేక చట్టాలు మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆ సందర్భంలో కనీసం మద్దతు ధర కల్పిస్తామని విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు వెనక్కి తీసుకుంటామని చేసిన వాగ్దానాలు నేటికీ నెరవేర్చలేదు నిరుద్యోగం పెరిగి ఉద్యోగాలు కోల్పోవడం అధిక ధరలు వంటి సమస్యలు కార్మికులు రైతులు ఎదుర్కొంటున్నారని పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల ను లేబర్ కోడ్ ల రూపంలో కాలరాస్తుందని పెట్టుబడులు దారుల ప్రయోజనాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని 12 గంటలు పెంచుతున్నాయని ఆశ ,అంగన్వాడి, మధ్యాహ్నం భోజన పథకం, ఐకెపి, వీఆర్ఏ వంటి కార్మికులకు గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరి చేయిస్తారని ఇటువంటి విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష టిడిపి మద్దతు ఇవ్వడం రాష్ట్ర ప్రజలకు, కార్మికులు రైతులకు నష్టదాయకమని ఇటువంటి విధానాలపై జరిగే మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పోల్ నాయుడు, జయ, వరలక్ష్మి, మంగమ్మ, పరదేశి నాయుడు, శ్రీను, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## కరువుతో అల్లాడుతున్న రైతు కష్టాలు ప్రభుత్వానికి పట్టావా



**అనకాపల్లి, నవంబర్ 21, మేజర్న్యూస్:**జిల్లాలో కరువు తో రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఆరోపించారు. స్థానిక గవరపాలెం లోని వెంకటరావు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగున్నర ఏళ్ల లో తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలకు నడ్డి విరిచారని ఆయన దుయ్యబట్టారు. జిల్లా అంతటా కరువుతో అల్లాడిపోతుంటే, రోము నగర%శీ% తగలబడుతుంటే చక్రవర్తి పిడేలు వాయించుకున్నట్లు జగన్ రెడ్డి తీరు ఉందని విమర్శించారు. సామాజిక సాధికారిక యాత్రలు కాదని, మంత్రులు విహారయాత్ర చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ చంద్రబాబు నాయుడుని, ప్రతిపక్షాలను తిట్టడానికే సమయం అంతా వృధా చేస్తున్నారే తప్ప రైతాంగం నష్టపోయిన పొలాలను చూడడానికి కరువుతో అల్లాడుతున్న రైతులు కష్టాలు చూడడానికి సమయం కేటాయించ లేకపోతున్నారన్నారు. రైతులకు సహాయ పడదామని, వారిని ఆదుకుందామని ఆలోచన లేకపోవడం వారి దుర్మార్గ చర్యలకు నిదర్శనమని మంత్రుల తీరుపై వెంకటరావు మండిపడ్డారు. ఇటువంటి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఎన్నుకుంటే రాష్ట్రం సర్వనాశనం అవుతుందన్నారు. ఏదేమైనా రాష్ట్రానికి దార్శినికుడు, అభివృద్ధి ప్రదాత ,సంపద సృష్టికర్త, చంద్రబాబునాయుడు మారుపేరని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వెంకటరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాండ్రేగుల సత్యనారాయణ, సాలాపు నాయుడు పాల్గొన్నారు

### మత్స్యకారులందరికి ఊచితంగా

## కంటి ఆపరేషన్లు చేయిస్తా-తోట నగేష్.

నక్కపల్లి/యస్.రాయవరం(మేజర్ న్యూస్):మత్స్యకారులకు అన్ని విధాలా అండగా ఉంటామని గ్రంధాలయ మాజీ చైర్మెన్ తోట నగేష్ అన్నారు.మంగళవారం బంగారమ్మపాలెం లో ప్రపంచ మత్స్యకార దినోత్సవం వేడుకకు హాజరు ఆయన బంగారమ్మపాలెం గ్రామంలో నేవల్ బేషిన్ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొని వెళ్తానని మత్స్యకారులంతా కలిసి రావాలన్నారు.తీర ప్రాంతంలో ఇప్పటికే 2,3 కంపెనీలు ఏర్పాటుతో మత్స్యకారులకు మత్స్యసంపద నశించి వేట గడవని పరిస్థితి నెలకొందన్నారు.మత్స్యకారులైనా మీరు ఐక్యతగా ఉంటే రాబోయే బల్క్ డ్రగ్ వంటి పరిశ్రమను తిప్పి పంపవచ్చు అన్నారు.జాతీయ మత్స్యకార సంఘం ఆద్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేయటం శుభపరిణామం అన్నారు.జాతీయ మత్స్య కార సంఘం వ్యవస్థాపకులు బి.ఆర్.రావు జయంతి రోజున ఈ ప్రపంచ మత్స్యకార దినోత్సవం జరుగుకోవటం మంచి పరిణామం అని,బి.ఆర్.రావు శాస్త్రవేత్త అని దేశానికి సాంకేతిక రంగంలో సేవలు చేశారని తెలిపారు. తీర ప్రాంతంలో కంపెనీలు ఏర్పాటు వలన గ్రామాలో క్యాన్సర్,కిడ్నీ సమస్యలు,గుండె జబ్బులు కాక,స్త్రీలకు గర్భస్రవాలు అధిక సంఖ్యలో ఉన్నాయని తెలిపారు.మత్స్యకారులు ఐక్యత కలిగి ఉన్నప్పుడే తీర ప్రాంతంలో పరిశ్రమ ఇబ్బందులు ఉండవన్నారు.మత్స్యకారుకొరకు త్వరలో బంగారమ్మపాలెం నుండి పాల్మన్ పేట వరకు ఉన్న మత్స్యకారులకు ఉంచితంగా కంటి ఆపరేషనులు పాయకరావుపేటలో చేయిస్తాన్నారు.బైరా పౌండర్ వైస్ చైర్మెన్ బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకార దినోత్సవం రోజన మత్స్యకారులను గుర్తించి తరువాత మర్చిపోయో పద్దతిగా కాకుండా మత్స్యకారులకు హక్కులు కాపాడె భాధ్యతా ప్రభుత్వాలుదే అన్నారు.మత్స్యకారులు సమస్యలకొరకు మేము మీవెంట ఉండి మాసంస్థ ద్వారా సహకారం అందిస్తామన్నారు.జాతీయమత్స్యకార సంఘ రాష్ట్ర అధ్యక్షులుమోసా అప్పలరాజు మాట్లాడుతూ కాలాలుమారినా తరాలు మారినా మత్స్యకారుల బ్రతుకు మారటం లేదన్నారు.20సంవత్సరాలు క్రితం ఏఏ సమస్యలు వస్తాయని ఆరోజు పోరాటం చేసామె నేటికి ఆసమస్యలు వస్తు ఉన్నాయి అన్నారు.తీరం మాహక్కు అయినా తీరంలో ఉన్న భూములుపై మా హక్కులు ఉండవు,పరిశ్రమలకు మాత్రం ఏటువంటి సమస్యలు ఉండవు వారికి నచ్చినట్లు వ్యవహారించి ఎమైనా చేయవచ్చు అన్నారు. మత్స్యకారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే బడ్జెట్ మత్స్యకారులు కోసమాని చెప్పుతున్న మత్స్యకారులకు ఇచ్చేది కేవలం5శాతం మాత్రమే అన్నారు.ఆక్వా రైతులని,కార్పోరేట్ కంపెనీలకు ఈ సబ్సిడిలు ఇస్తున్నరని,ఆనాటి కాలం నుండి సంద్రంపై జీవనం సాగిస్తున్న మా మత్స్యకారులకు ఇస్తున్నది నామమాత్రమే అని దీనిని సవరించి మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.బంగారుచిట్టి మాట్లాడుతూ అమాయకులైనా మత్స్యకారులను మభ్యపెట్టి కంపెనీలు ఏర్పాటు చేయటం జరుగుతుందనీ,మత్స్యకారులు నియోజకవర్గంలోసుమారు 40000వేల ఓట్లు ఉన్నామనీ,ఆయనను రాజకీయ ప్రాధాన్యత లేదనీ అన్నారు.సర్పంచ్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ నేవల్ బేషిన్ సమస్య పై దృష్టిపెట్టి మాగ్రామానికి న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకార జిల్లా అధ్యక్షులు కొవిరివెంకటేష్,జిల్లా వర్కింగ్ అధ్యక్షులు మైలపిల్లి జగ్గారావు,రాష్ట్ర కోశాదికారి ఒరుపుల శంకర్,గ్రామ స్వరాజ సమితి చైర్మెన్ రాము,బైరా సంస్థ డైరెక్టర్ షరీఫ్,మత్స్యకార సంఘ నాయకులు కోదండరావు,సిరిపల్లి అప్పలరాజు,శివ,కాశిరమణ,కోదండరావు,మాజీ ఎంపిటిసి రాజారావు,వైస్ ఎంపిపి అప్పన్న,చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు

## గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల సన్నిధి కి చేరుకున్న అయోధ్య పవిత్రమైన అక్షింతలు

**అనకాపల్లి, నవంబర్ 21, మేజర్న్యూస్:** అయోధ్య రామ జన్మభూమి లోని రామస్పర్శ చేసిన అయోధ్య నుంచి పవిత్రమైన అక్షింతలు మంగళవారంరైలు మార్గం ద్వారా అనకాపల్లి గౌరీ పంచాయతన దేవాలయ మండపం లోని శ్రీ గౌరీ పరమేశ్వర సన్నిధికి చేరుకున్నాయి.ఈ పవిత్రమైన అక్షంతలకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ అక్షింతలను ప్రతి గ్రామాలలో ఇంటింటికి ఈ పవిత్రమైన అక్షింతలను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బంకుపల్లి సత్తిబాబు, దేవాలయం ప్రధానచకులు గోపాలకృష్ణ శర్మ. సూర్యనారాయణశాస్త్రి. ఆలయ కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, పెంటకోట ఉమామహేశ్వరరావు, ఆలయ మాజీ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి బుద్ధ సీతారాం, బజరంగ్ దళ్ అనిల్ కుమార్, ఆడారి రాజు, విల్లూరు శ్రీను, శ్రీ గౌరీ గీత మహిళా మండలి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఎర్రగొండమ్మ తల్లి ఆలయంలో సామూహిక గాయత్రి హెూమం



కొయ్యూరు నవంబర్ 21 మేజర్ న్యూస్: మండలంలోని నడింపాలెం శరభన్నపాలెం గ్రామాల మధ్యన వెలసిన శ్రీశ్రీశ్రీ ఎర్ర గొండమ్మ తల్లి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామూహిక గాయత్రి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో విశ్వ గాయత్రి ఫౌండేషన్ సౌజన్యంలో నిర్వహించిన సామూహిక గాయత్రీ హెూమ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన భక్తులు గిరిజన పూజారులు పాల్గొని హెూమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ గాయత్రి ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి ప్రసాద్ అభ్యర్థన మేర గాయత్రి మహా హెూమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. గాయత్రి హెూమం నిర్వహించడం వల్ల ఆయా ప్రాంతాలు సుభిక్షంగా ఉంటాయని పేర్కొన్నారు. భక్తి పారవశ్యాన్ని ఆధ్యాత్మికతను పెంపొందించే విధంగా గాయత్రి మహా హెూమాన్ని ఏర్పాటు చేసిన ధార్మికవేత్త ప్రసాద్ కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ గాయత్రి ఫౌండేషన్ ప్రతినిధులు పలు ధార్మిక సంస్థల ప్రతినిధులు మహిళలు భక్తులు పాల్గొన్నారు

## కుల గణన సర్వే పై శిక్షణ కార్యక్రమం

పాయకరావుపేట నవంబర్ 21 మేజర్న్యూస్:పాయకరావుపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న స్త్రీ శక్తి భవనం లో ఎంపీడీవో సాంబశివరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి కుల గణన సర్వే పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు ఎంపీడీవో కుల గణన సర్వే నిర్వహణ పై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ నెల 27 నుంచి వారం రోజుల పాటు ఈ సర్వే జరుగుతుందని తెలిపారు.గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి కుల గణన చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ.ఓ.ఆర్.డి చంద్రశేఖర్,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది,మహిళ సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన తనూజ



పాయకరావుపేట నవంబర్ 21 మేజర్ న్యూస్:శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థిని కర్రి తనూజ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు విద్యా సంస్థల అధినేత సి.హెచ్.వి.కె.నరసింహారావు తెలిపారు.కర్నూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో విశాఖపట్నం జిల్లా తరుపున ఆడిన కర్రి తనూజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. డిసెంబర్ మొదటి వారం లో హర్యానా రాష్ట్రం సిరసా లో జరగనున్న పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఆడనుంది.ఈ సందర్భంగా తనూజ మాట్లాడుతూ వరసుగా రెండవ సంవత్సరం కూడా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని,తమ కళాశాల నందు హ్యాండ్ బాల్ కోచ్ సురేష్ ఇస్తున్న కోచింగ్ మరియు తాను చేస్తున్న సాధన ద్వారా తనకు ఈ అవకాశం లభించిందని తెలిపింది.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ని ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు అభినందించారు

## గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి

### పిఎసిఎస్ చైర్మన్ సూరిబాబు

కొయ్యూరు నవంబర్ 21 మేజర్ న్యూస్ : వివిధ పథకాలలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహా నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని పిఎసిఎస్ చైర్మన్ సుమర్ల సూరిబాబు కోరారు. మండలంలోని బూదరాళ్ల పంచాయతీలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో 'ఆవాస్ దివాస్' వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాల నిర్మాణాలు త్వరితగతిని పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. గతంలో అధికార పార్టీ నేతలు కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరేదని నేడు ఆ పరిస్థితి లేదని ఎటువంటి బేధభావం చూపకుండా రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం వర్తింప చేస్తోందన్నారు. పేదవాడి సొంతింటి కల సాకారానికి ప్రభుత్వం పక్కా గృహాలను మంజూరు చేసిందని వాటి నిర్మాణాలు




త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. అర్ధాంతరంగా నిలిపివేసిన గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి వెనువెంటనే బిల్లులు చెల్లింపులు చేయడం జరుగుతుందని గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ అధికారం వల్ల గిరిజనులకు జరిగిన మేలేమీలేదు

### కొయ్యూరును కరువు మండలంగా ప్రకటించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ




కొయ్యూరు నవంబర్ 21 మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక గిరిజన ప్రాంత ప్రజలకు జరిగిన మేలేమీలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఆరోపించారు. మండలంలోని అంతాడ పంచాయతీ గుమ్మళ్లపాలెం గ్రామంలో సీపీఐ పార్టీ మండల సమితి సమావేశం నిర్వహించారు. మాజీ సర్పంచ్, సీపీఐ సీనియర్ నేత కూడా కొండమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పాల్గొన్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీల వల్లే గిరిజన ప్రాంతంలో గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలు తప్పితే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో ఒక్క ఇల్లు కూడా కట్టిన దాఖలాలు లేవన్నారు. కనీసం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయలేదని విమర్శించారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలని చెబుతూ ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. బోయ వాల్మీకులను, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చాలనే వైసీపీ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ పార్టీ గిరిజనుల తరపున పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. కొయ్యూరు మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ త్వరలో ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గం నుండి సిపిఐ అభ్యర్థి పోటీ చేయడం జరుగుతుందన్నారు. పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఇప్పటినుండే నేతలు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు అభిమానులు సిపిఐ అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని జిల్లా కార్యదర్శి సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు, ఎంపీటీసీ సత్యవాణి, రైతు సంఘం నేత కొండలరావు నానాజీ తదితర పలువురు పాల్గొన్నారు.

## కాపీ లబ్ధిదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ కోరిన ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ మత్స్య రాస విశ్వేశ్వర రాజు.

జి.మాడుగుల నవంబర్ 21, మేజర్న్యూస్ జి మాడుగుల మండలం వంజరి పంచాయితీ వంజారి గ్రామానికి చెందిన బాధితులు న్యాయం చేయాలని ఎస్టీ కమిషన్ సభ్యులు విశ్వేశ్వర రాజు గారి దృష్టికి తీసుకు వచ్చారు, కలెక్టర్ గారికి విశ్వేశ్వర రాజు గారు కోరుతూ జాతీయ రహదారి 516%జు% రోడ్డు వెడల్పు కొరకు నిర్మాణం కోసం వంజరీ మరియు ములకాయ పుట్టు గ్రామస్థులకు కాపీ లబ్ధిదారులు సుమారు 62 మంది అలాగే గెమ్మెలి పంచాయితీ కడగడ్డ, వొరిగెల పాలెం రెండు గ్రామాలకు సంబంధించి 23 మంది కాపీ లబ్ధిదారులకు కుటుంబాలకు నష్టం జరుగుతుంది అని అన్నారు.వారి పట్ట భూముల్లో చాల ఏళ్లుగా సిల్వర్ కాపీ,మిరియాలు మామిడి, నిమ్మ తోట అలాగే పోడు భూములకు %=ాఖీ=% పట్ట ఉంటు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు,దీనిపైన తక్షణమే పరిగణంలో తీసుకుని దినికి సంబందించి ఉన్నత అధికారులతో సర్వేచేయించి జాతీయ రహదారి నిర్మాణానికి భూమి హక్కుదారులకు నష్టం వాటిల్లకుండా దానికీ తగ్గట్టు నష్టపరిహారం చెల్లించాలని విశ్వేశ్వర రాజు లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు



# 17వ సూర్య అనకాపల్లి-అల్లూరి

## అల్ ఇండియా అంతర్ విశ్వ విద్యాలయాల వాలీబాల్ పోటీలకు డైట్ కళాశాల విద్యార్థినిలు



**అనకాపల్లి, నవంబర్ 21, మేజర్న్యూస్:**ఇటీవల జరిగిన జె.యెన్.టి.యు. జి.వి లో అంతర కళాశాలల వాలీబాల్ పోటీలలో అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (డైట్ కళాశాల) విద్యార్థినిలు సి ఎస్ ఈ డిపార్టుట్మెంట్ ఎ. టాన్సీరాణీ, సివిల్ డిపార్ట్మెంట్ కే. సింధు సెలెక్ట్ అయి డిసెంబర్ 8 నుంచి 12 వరకు తిరుపతి జిల్లా పద్మా వతి మహిళా విశ్వ విద్యాలయాల లో జరుగు పోటీలలో పాల్గొంటున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సి హెచ్ శ్రీనివాసరావు తెలిపారు. డైట్ కళాశాల విద్యార్థినులు పోటీలకు అంతర్ విశ్వ విద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు పాల్గొనుచున్నందున కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు , డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కే పార్వతి , డీన్ అకాడెమిక్స్ కోర్డనేటోర్ కృష్ణ నాగ్, కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## అపరిష్కృతంగా ఉన్న సీనియర్ సిటిజన్స్ సమస్యలు పరిష్కరించాలి




**అనకాపల్లి, నవంబర్ 21, మేజర్న్యూస్:**రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న సీనియర్ సిటిజన్స్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి. నారాయణమూర్తి అన్నారు. స్థానిక జార్జి క్లబ్ మీటింగ్ హాలులో మంగళవారం జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అనంతపురం, చిత్తూరు, కృష్ణా, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, బాపట్ల, ఏలూరు, తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి తదితర జిల్లాల నుంచి నలభై మంది అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. సీనియర్ సిటిజన్స్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించాలని ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో ఏపీ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. రామచంద్రరావు, కోశాధికారి మదన్మోహన్ రెడ్డి, అనకాపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.గౌరీపతి, అసోసియేషన్ బి.ఎల్.ఎన్.శర్మ, ఉపాధ్యక్షులు ఎం.బి.వి స్వామి, కోశాధికారి విల్లూరి సత్యనారాయణ, ప్రతినిధులు తమ్మిరాజు, కె.ఎం. నాయుడు, ఎన్. ముని గోపాలకృష్ణ, సూర్యనారాయణ, వీరభద్రరావు, మోతూకారు వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు నిర్మల, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చమ్మ చింత గ్రామంలో అమూల్ పాల కేంద్రం ప్రారంభం



నాతవరం మేజర్ న్యూస్.: వెటర్నరీ సిబ్బంది ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ శ్రీనాగ గోపి అమూల్ పాల కేంద్రాన్ని కొత్తగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులందరికీ వెటర్నరీ సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. సిబ్బంది మాట్లాడుతూ మిగతా డైలీ కన్నా నాలుగు నుంచి ఐదు రూపాయలు లీటరుకు ఎక్కువగా అమూల్ డైరీలో ఇస్తున్నారని, పాలు పోసే రైతులకు ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందని, అలాగే స్వల్ప దీర్ఘకాల లోన్లు కూడా ఇస్తారని చెప్పారు. అమూల్ పాల కేంద్రంలో పాలుపోసే రైతులకు గవర్నమెంట్ సబ్సిడీలు వర్తిస్తాయని రైతులందరికీ నూటికి ఐదు రూపాయలు బానస్ ఇస్తారని, ప్రతి పది రోజులకి పేమెంట్ చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ వెలగాధ కొండబాబు, మాజీ వైస్ సర్పంచ్ సత్తిబాబు, అంబటి నూకరాజు, పాలు సెక్రెటరీ ధనలక్ష్మి, వెటర్నరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## గిరిజన పూజారులకు పూజా సామాగ్రి పంపిణీ



కొయ్యూరు నవంబర్ 21 మేజర్ న్యూస్ : ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో కొయ్యూరు గొలుగొండ మండలాలకు చెందిన పలువురు గిరిజన పూజారులకు పూజా సామాగ్రిని అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు జికే వీధి చింతపల్లి జిమాడుగుల రాజవొమ్మంగి మండలాలతో పాటు అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లో గల పలు దేవాలయాలకు ప్రతినెల ధూప దీప నైవేద్యాలకు ఉచితంగా పూజ సామాగ్రిని అందజేస్తున్నట్లు ధార్మిక సేవా సంస్థల ప్రతినిధి డివిడి ప్రసాద్ తెలిపారు. గతంలో 180 దేవాలయాలకు సామాగ్రిని దాతల సహాయంతో ఉచితంగా అందజేసేవారమని గత రెండు నెలలుగా మారుమూల గ్రామాల్లో గల దేవాలయాలతో పాటు 216 దేవాలయాలకు నెలకు సరిపడా పూజా సామాగ్రిని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్, దాతల సహకారంతో ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతంలో హిందూ ధర్మాన్ని ప్రభలింపచేసే విధంగా దాతల సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సూర్య 17 శ్రీకాకుళం

## పంచాయతీ అభివృద్ధి పనులపై సమీక్ష

నరసన్నపేట,నవంబర్21(మేజర్న్యూస్):నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో చేపడుతున్న, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సర్పంచ్,వార్డు మెంబర్లు, మరియు అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ



నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు వేగవంతం చేయాలని, నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన నరసన్నపేట పట్టణాన్ని అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని కృష్ణ చైతన్య అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఈరాష్ట్రానికి దిక్సూచి:ఎంపీ

శ్రీకాకుళం,నవంబర్21(మేజర్న్యూస్)పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం సీతాపురం, పెద్దబొడ్డపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాబు స్యూరిటీ-భవిష్తుకు గ్యారంటీ అనే కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు కింజరాపు



రామ్మోహన్ నాయుడు , పలాస ఇంచార్జ్ గౌతు శిరీష కార్యక్రమంలో భాగంగా పెద్దబొడ్డపాడు లో వైసీపీ నుంచి టిడిపిలోకి సుమారు 90 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. ఈ రాష్ట్రానికి చంద్రబాబు దిక్సూచి, అవినీతి మయమైన వైకాపా పాలనకు చరమగీతం పలికి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేసే చంద్రబాబు రాక కోసం ప్రజలందరూ ఆతృతతో ఎదురుచూస్తున్నారనిఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయితీ ఈఓగా సవర చిన్నారావు



నరసన్నపేట,నవంబర్21(మేజర్న్యూస్):నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్య నిర్వహణ అధికారిగా సవర చిన్నారావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ఇక్కడ ఈవోగా పనిచేస్తున్న సింహాద్రి పదోన్నతి పొందడంతో కాళీ ఏర్పడింది.జలుమూరు మండలంలో గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న చిన్నారావుకు ఈవోగా బాధ్యతలను అప్పగించారు.

## పెద్దదూగంలో మూడవ రోజు పల్లె నిద్ర

జలుమూరు,నవంబర్21(మేజర్న్యూస్):జలుమూరుమండలం పెద్దదూగం గ్రామ పంచాయితీలో పల్లె నిద్ర కార్యక్రమంలో మూడవ రోజు మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాసు,యువ నాయకులు ధర్మాన చైతన్య ఆదేశాల మేరకు రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కనుసు సీతారాం,



ఎంపీపీ శ్రీవాన గోపి, దోమ మన్మథరావు, తంగి మురళీకృష్ణ, ధర్మాన జగన్,వెలమల రామరావు సర్పంచ్ తర్ర మాధవి తర్ర మన్మథరావు,మూకళ్ల సత్యం, రావాడ హిమవంత్ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్నారు.

## ఫిష్ ఆంధ్ర లాంజ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**-మత్స్య కారుల అభివృద్ధి కే కొత్త పథకం**

**-జిల్లాలో తొమ్మిది యూనిట్లు మంజూరు కాగా కొత్తూరు మండలానికి ఒకటి**

కొత్తూరు నవంబర్ 21(మేజర్ న్యూస్) పాతపట్నంనియోజకవర్గం కొత్తూరు మండలంలో మంజూరైనఫిష్ ఆంధ్ర లాంజ్ యూనిట్ ను మంగళవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు.ఒక్కక్క యూనిట్ యాభై లక్షల రూపాయల వ్యయం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య కారుల అభివృద్ధి కోసం



ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ఫిష్ ఆంధ్ర లాంజ్ పథకం ప్రవేశపెట్టారని అన్నారు.మొత్తం తొమ్మిది యూనిట్లు మంజూరు కాగా ఒకటికొత్తూరు లో ప్రారంభించడం జరిగిందని అన్నారు.మత్స్య కారుల జీవన ప్రమాణాలు పెరిగి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు.ఫిష్ ఆంధ్ర లాంజ్ తో ప్రభుత్వం అన్ని రకాల చేపలు ప్రజలకు అందుబాటులోనికి తీసుకోనివచ్చిందని అన్నారు. ప్రభుత్వ మత్స్యశాఖఆధ్వర్యంలో లో ప్రారంభించిన లాంజ్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమానికిస్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి,అధ్యక్షత వహించారు.గోగుల ప్రసాదరావు నాయుడు, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ , మండలతహసీల్దార్ యం చక్రవర్తి, కొత్తూరు కోపరేటివ్ సొసైటీఅధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, వైసీపీ జిల్లాకార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, వైసీపీ నేత పడాల లక్ష్మణరావు ,గండివలస ఆనందరావు బుయ్యాల శ్రీనివాసరావు, గోగుల బాల చంద్రబాబు,గోగుల చిట్టిబాబు, యూనిట్ యజమాని పిన్నింటి లక్ష్మీ కొండ, పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలు , పంకజ దాసు, లోతుగెడ్డ తిరుపతిరావు, పెద్దకోట సాధుబాబు, పలువురు వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ధారాళంగా తెలుగు చదవగలగాలి

కోటబొమ్మాళి, నవంబర్ 21, మేజర్ న్యూస్:ఈ నెల 21, 22 తేదీల్లో 2 రోజుల పాటు జరిగే లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం (లిప్) సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన 6,7,8 తరగతులు బోధిస్తున్న తెలుగు



సబ్జెక్టు ఉపాధ్యాయులకు నిమ్మాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యా శాఖాధి కారి యస్. అప్పలరాజు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుగు భాష బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులలో భాషా సామర్థ్యాలు పెంపుకు కృషి చేయాలని పేర్కొన్నారు. అభ్యసనాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా విధ్యార్థులు ధారాళంగా తెలుగు చదవగలగాలని, చదివినది అర్థం చేసుకొని వ్యక్తపరచగలగే విధంగా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంగి వెంకటరమణ, డి.అర్.పి. అర్ లావణ్య, సి.యం అర్. టి త్రివేణి సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన 47 మంది ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమానికి హాజరైనారు.

# నేరవేరిన ఉత్తరాంధ్ర అయ్యప్ప భక్తుల నిరీక్షణ

**-ఎంపీ రామ్మోహన్ నాయుడు డిమాండ్ కు తూర్పుకోస్తా రైల్వే జీఎం ఆమోదం**

**-శ్రీకాకుళం రోడ్డు, విశాఖ నుంచి శబరిమలకు ప్రత్యేక రైళ్లు**

**-ఉత్తరాంధ్ర నుంచి తొలిసారిగా అవకాశం**

శ్రీకాకుళం,నవంబర్21(మేజర్న్యూస్): ఉత్తరాంధ్ర కు చెందిన భక్తులకు చాలాకాలంగా ఊరిస్తున్న శబరిమలై ప్రత్యేక రైళ్లు ఎట్టకేలకు పట్టాలెక్కనున్నాయి. మండల దీక్ష చేపట్టిన అయ్యప్ప భక్తులు ఇరుముడితో పవిత్రంగా శబరిమలేశుని దర్శించుకునేలా ప్రత్యేక రైలు ప్రారంభించాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన డిమాండ్ కు వాల్తేర్ డీఆర్ఎం సమన్వయంతో తూర్పుకోస్తా రైల్వే జీఎం ఆమోదం తెలిపారు. ఈ మేరకు శ్రీకాకుళం రోడ్డు, విశాఖపట్నం నుంచి వేరువేరుగా 2 ప్రత్యేక రైళ్లను ప్రారంభించనున్నట్లు మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఏటా వేలాది మంది భక్తులు అయ్యప్ప దీక్షలు చేపడతారని, డిమాండ్ కు సరిపడా రైళ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ వివిధ సందర్భాల్లో రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. తూర్పుకోస్తా రైల్వే జీఎం మనోజ్ శర్మ, ఖుర్దా రోడ్డు డీఆర్ఎం హెచ్ఎం బజ్వా, వాల్తేర్ డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ లతో పలు దఫాలు సమావేశమై రైళ్ల ప్రాధాన్యతను వివరించారు. దీనిపై సుముఖత వ్యక్తం చేసిన రైల్వేశాఖ.. శ్రీకాకుళం రోడ్డు, విశాఖపట్నం నుంచి 2 రైళ్లను మంజూరు చేసింది.



వీటి కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన రామ్మోహన్ నాయుడు గారు, జీఎం, వాల్తేర్ డీఆర్ఎం లతో ఫోన్లో మాట్లాడారు. తమ ప్రాంత భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని, ఆమోదించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

**రైళ్ల సమయాలివే..**

ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ డివిజన్ నుంచి మాత్రమే ఏటా సీజన్ కొల్లాంకు ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ఉత్తరాంధ్ర నుంచి తొలిసారిగా శబరిమలైకు ప్రత్యేక రైళ్లు మంజూరు కావడంపై భక్తుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. శ్రీకాకుళం రోడ్డు-కొల్లాం స్పెషల్ ఎక్స్ ప్రెస్ (08537/08538) నవంబర్ 25 జనవరి 27 వరకు ప్రతి శనివారం ఉదయం 11 ప్రారంభం కానుంది. చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి, సింహాచలం, దువ్వాడ (బైపాస్) మీదుగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాంలో ఆదివారం రాత్రి 7.35 గంటలకు బయలుదేరి, సోమవారం రాత్రి 2 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. ఇందులో రిజిస్ట్రేషన్, జనరల్ బోగీలు సహా 22 కోచ్ లు ఉంటాయి. అలాగే... విశాఖపట్నం-కొల్లాం వీక్లీ స్పెషల్ రైలు(08539/08540) నవంబర్ 29 నుంచి జనవరి 31 వరకు ప్రతి బుధవారం ఉదయం 8.20 గంటలకు ప్రారంభం కానున్నది. దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి మీదుగా ప్రయాణించి, గురువారం మధ్యాహ్నం 12.55 గంటలకు గమ్యానికి చేరుకుంటుంది. కొల్లాంలో ప్రతి గురువారం రాత్రి 7.35 గంటలకు బయలుదేరి, శుక్రవారం రాత్రి 11.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. రైళ్లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ రామ్మోహన్ నాయుడు భక్తులను కోరారు.

# పారా లీగల్ వాలంటీర్లు ఉచిత న్యాయ సేవలు

**జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా**

శ్రీకాకుళం,నవంబర్21(మేజర్ న్యూస్): పారా లీగల్ వాలంటీర్లు వాలంటీర్లు ఎంతో బాధ్యతగా వ్యవహరించి ఉచితంగా న్యాయ సేవలు అందించాలని శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఈ నేటి నుంచి ఐదు రోజులపాటు శ్రీకాకుళం జిల్లా కోర్టులో న్యాయ సేవా సదంలో జరిగే పారాలిగల్ వాలంటీర్స్ ట శిక్షణ కార్యక్రమాన్ని ఓరియంటేషన్ కోర్సులో ప్రారంభ ఉపన్యాసం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జిగారు మాట్లాడుతూ అవసరమైన చట్టాల పై ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రాథమిక అవగాహనను పారా లీగల్ వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమంలో ఏర్పరచుకొని వారు బాధ్యతాయుతముగా ఉచితంగా న్యాయ సేవలు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు అన్నెపు భువనేశ్వర్రావు న్యాయవాది శ్రీకాకుళం బార్ అసోసియేషన్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించి రాజ్యాంగము ప్రాథమిక హక్కులు విధులు మొదలగు అంశాలపై మాట్లాడారు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లాలోని ఇతర కోర్టులు ఆముదాలవలస ఇచ్చాపురం కోటబొమ్మాలి నరసన్నపేట పలాస పాలకొండ రాజాం సోంపేట టెక్కలి కొత్తూరు పొందూరు పలాస పాతపట్నం చెందిన పారా లీగల్ వాలంటీర్లు వర్చువల్ గా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవా సదంలో పెద్ద సంఖ్యలో లీగల్ వాలంటీర్లు ప్రత్యక్షంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 26 నుంచి జిల్లాలో భారత వికసిత సంకల్పయాత్ర

**-కేంద్ర ప్రభుత్వ పథకాల విస్తృత ప్రచారమే లక్ష్యం**

**-కేంద్ర జాయింట్ సెక్రెటరీ రోహిత్ మాథూర్**

శ్రీకాకుళం, నవంబర్ 21 (మేజర్ న్యూస్):కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విధానాలకు సంబంధించి పౌరులకు అవగాహన కల్పించడం, అలాగే ప్రధాన పథకాలు నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిని చేరుకునేలా పనిచేయడం వికసిత భారత సంకల్ప యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రెటరీ రోహిత్ మాథూర్ అన్నారు. జిల్లాలో ఈనెల 26వ తేదీ నుంచి జనవరి ఒకటవ తేదీ వరకు వికసిత సంకల్పయాత్ర ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్నులపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఆయన జిల్లా అధికారులతో సమీక్షలో మాట్లాడారు. వివిధ పథకాల కింద అర్హులైనప్పటికీ ఇప్పటివరకు ప్రయోజనం పొందని బలహీన వర్గాలను చేరుకోవడం అవసరమని, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లాంటి పథకాలు అందుకు నిదర్శనమని, యాత్ర ప్రధాన ఉద్దేశం కూడా అదేనని అన్నారు. జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ 17 సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులకు



అందుతున్న అంశంలో గణాంకాలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు. పథకాల విస్తృత ప్రచారం కోసం ఏమేమి చేయొచ్చని అధికారుల నుంచి సూచనలు సలహాలను కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకములకు అర్హులైన లబ్ధిదారులకు లబ్దిచేకూర్చే విధంగా తగు ప్రచారం చేయవలసినదిగా జిల్లా అధికారులకు సూచనలు జారీ చేశారు. సమీక్షా సమావేశములో వికసిత భారత సంకల్ప యాత్ర, జిల్లా నోడల్ అధికారి, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆర్.వెంకటరామన్, జిల్లా పంచాయతి అధికారి వి.రవికుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పథక సంచాలకులు డి.వి.విద్యాసాగర్, జిల్లా నీటి యాజమన్య శాఖ పథక సంచాలకులు జి.వి.చిట్టిరాజు, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారి వాసుదేవరావు, ఇతర జిల్లా స్థాయి అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సాంకేతిక అధికారులు పాల్గొన్నారు.

## 181వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం

జలుమూరు,నవంబర్21(మేజర్ న్యూస్):జలుమూరు అక్కురాడ సచివాలయం పరిధిలో గల కామినాయుడుపేట లచ్చన్నపేట లో 181 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్, పార్టీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ హాజరయ్యారు. గడపగడపకు తిరిగి



సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాల బుక్ లెట్ ను వివరిస్తూ వారికి చేకూర్చిన లబ్దిని, కుటుంబానికి జగన్ ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు. లబ్ధిదారులకు కొందరు జగనన్న కాలనీ కావాలి అని అడగగా ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ ఎవ్వరికి ఇల్లు లేదో వారికీ అర్హత ఉంటే తప్పనిసరిగా ఇల్లును ఇస్తామని చెప్పారు, అక్కురాడ సచివాలయం పరిధిలో 6 యాక్టర్స్ గవర్నమెంట్ భూములు ఉన్నవి దానిని సర్వే చేసి ఆ స్థలంలో జగనన్న కాలనీ ఇల్లు ఇస్తామన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, అక్కురాడ సర్పంచ్ చల్ల రామమూర్తి నాయుడు,సర్పంచ్ తనయుడు చల్ల కిరణ్ కుమార్,వైస్ సర్పంచ్, సోషల్ మీడియా కో కన్వీనర్ కర్రి అయ్యప్ప, మాజీ సర్పంచ్ బోర రామకృష్ణ, సచివాలయం కన్వీనర్ చెంచాల ఆదినారాయణ, సెక్రటరీ అప్పలనాయుడు, డిజిటల్ అసిస్టెంట్ సాయి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శరత్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ సుధీర్, వీఆర్వో శిరీష, ఏఎన్ఎం లక్ష్మి, మహిళా పోలీస్ మిగత సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ లొట్టి శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎసిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు పాగోటి రాజప్పలనాయుడు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్, జే సి ఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ , పార్టీ నాయకులు దాము మన్మధరావు, పొన్నాడ విజయ్ కుమార్, కోన దాము,యలమంచిలి సర్పంచ్ రవి కుమార్,పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ తిమడాం వి.అసిరినాయుడు,యలమంచిలి ఎంపీటీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు ప్రాముఖ్యత తెలుసుకోవాలి

**-అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలిలి**

**-కుల, మతాలకు అతీతంగా స్వేచ్ఛ, స్వతంత్రంగా వేసేదే ఓటు**

**-జాయింట్ కలెక్టర్ ఎం నవీన్**

శ్రీకాకుళం, నవంబర్21(మేజర్ న్యూస్): ప్రతి ఒక్కరు ఓటు హక్కు ప్రాముఖ్యత తెలుసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు.మంగళవారం పురుషుల ప్రభుత్వ కళాశాల ప్రధాన రహదారి నుండి ఉదయం 10.00గంటలకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. జిల్లా జనాభాలో 18 ఏళ్లు నిండిన 46 వేలమంది యువత ఉండగా వారిలో 18 వేల మంది మాత్రమే ఓటర్లుగా నమోదు అయ్యారని చెప్పారు. మిగిలిన వాళ్ళు కూడా ఓటర్లుగా చేరాలన్నదే స్వీప్ కార్యక్రమం లక్ష్యమన్నారు. జిల్లాలో 2500 మంది అధికారులు 24 లక్షల మంది ఓటర్ల జాబితా తయారీలో ఎంతో శ్రమకోర్చి పనిచేస్తారని, అన్ని వర్గాల సహాయ సహకారాలతోనే అది సాధ్యమన్నారు. ఓటుహక్కు వినియోగించని వారికి మనం అవగాహన కల్పించడం చాలా అవసరమన్నారు. ప్రతి ఓటు చాలా కీలకమని స్వీప్ కార్యక్రమ నిర్వహణ ముఖ్య ఉదేశ్యం అవగాహన కల్పించేందుకేనన్నారు. 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటరుగా నమోదయ్యే ప్రక్రియ ఆన్లైన్లో ద్వారా చేసుకోవచ్చున్నారు. ఈ రోజు నుండి డిసెంబర్ నెలా9 వరకు నమోదు ప్రక్రియ సాగుతోందని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుల, మతాలకు అతీతంగాస్వేచ్ఛ, స్వతంత్రంగా వేసేదే ఓటు అని జాయింట్ కలెక్టర్ అన్నారు. స్వీప్



కార్యక్రమాల్లో యువత ప్రధాన పాత్ర పోషించాలన్నారు, ఓటు హక్కు కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఇందుకు సంబంధించిన విధివిధానాలు, ఆన్లైన్లో దరఖాస్తు విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలను చైతన్య పరచేందుకు బైక్ ర్యాలీ బాగా ఏర్పాటు చేసిన ఆర్ డి ఓ, ఎంఆర్ఓ,మున్సిపల్ కార్పొరేషన్ ఎసిపి, తదితరులకు అభినందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సి హెచ్ రంగయ్య, తహశీల్దార్ కె.వెంకటరావు, సచివాలయం సిబ్బంది, వివిధ

## ఓటును సరైన మార్గంను ఎంచుకోండి

మేజర్, న్యూస్ టెక్కలి:- టెక్కలి మండలం లో టెక్కలి లో సబ్ కలెక్టర్ నూరుల్ కుమార్ అధ్యక్షతన టెక్కలి ఎంఆర్ఓ కూర్మన. ప్రవల్లిక ఆధ్వర్యములో ఓటు



విలువ తెలుసుకో ఓటును నోట్ తో ముడి పెట్టవద్దు అని మరియు ఓటు మన భవిష్యత్ దారిచూపుతుంది. అలాగే కొత్తగా ఓటు నమోదు చేసుకొనుటకు,విదేశాలలో వున్నవారు కూడా ఓటు ఎలా నమోదు చేసుకొవచ్చు, ఓటు కార్డు ను మీ యొక్క ఆధార్ నంబర్ ను లింక్ చేయటం కోసం,ఓటర్ తొలగించుట మరియు అభ్యంతరాలు తెలియ్నుటం.ఓటర్ కార్డు పైన్ పేర్లు మరియు ఎటువంటి మార్పు చేర్పులు చేయుట గురించి వివరణ ఇవ్వడం కోసం సబ్ కలెక్టర్, ఎం అర్ ఓ, మరియు సచివాలయం సిబ్బంది, బీ ఎల్ ఓ లు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ద్వి చక్రవాహనలపై స్థానిక ఎం అర్ ఓ ఆఫీస్ నుండి ఇందిరా గాంధీ కూడలి వరకు ర్యాలిగా ఓటును అమ్ముకోవద్దు - భవిష్యత్ ను బలి చేసుకొద్దు అని నినాదాలు చేసుకుంటూ వెళ్లారు.

## ఎంపీ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక.

శ్రీకాకుళం,నవంబర్21(మేజర్న్యూస్):వజ్రపుకొత్తూరు మండలం సీతాపురం,పెద్ద బోడ్డపాడు గ్రామంలో గత నాలుగేళ్లుగా సాగునీరు అందక



ఇబ్బందులకు గురవుతున్న రైతులు సుమారు 100కుటుంబాలువైసిపి నుంచి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఎంపీ రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరిష అద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు

శ్రీకాకుళం,నవంబర్21(మేజర్న్యూస్):56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయం మరియు జిల్లా లోని శాఖా గ్రంథాలయంలలో విజయ వంతంగా గ్రంథాలయ వారోత్సవాలు



నిర్వహించినందులకుగాను సెక్రటరీ బుర్రి కుమార్ రాజు కు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్ పర్సన్ శ్రీమతి సువ్వారి సువర్ణ మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా జిల్లాలో వారోత్సవాలు విజయవంతంగా జరుగుటకు సహకరించిన గ్రంధ పాలకుల కు చదువరులకు క్రుతఘ్నతలు తెలిపారు.

## తెప్పోత్సవానికి మంత్రి ధర్మానకు ఆహ్వానం

శ్రీకాకుళం,నవంబర్ 21(మేజర్న్యూస్):ఈ నెల 24న క్షీరాబ్ది ద్వాదశి ని పురస్కరించుకుని అరసవల్లిలో జరిగే తెప్పోత్సవానికి మంత్రి ధర్మానను ఆలయ పాలక మండలి సభ్యులు ఆహ్వానించారు. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు ఇంద్ర పుష్కరిణిలో ఉషా పద్మిని ఛాయా సమేతంగా



స్వామి వారిని ఊరేగించనున్నారు. ఇందులో భాగంగా నావికోత్సవం,శ్రీ చక్రార్చన జరుగుతాయి.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ ..హంస వాహన సేవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పాలక మండలి సభ్యులను ఆదేశించారు.ఈవో హరి సూర్య ప్రకాష్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మండవిల్లి రవి, లుకలాపు గోవింద రావు, దుక్క గన్ని రాజు, జలగడుగుల శ్రీనివాస్, మైలపల్లి లక్ష్మి, ద్వారపు అనురాధ, జోగి మల్లేమ్మ, వాబ యోగి, నేమలిపురి కోటేశ్వర చౌదరి, కొంచాడ సోమేశ్వర రావు, వభ లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సాధనతోనే సత్ఫలితాలు

**గ్రిగ్స్ పోటీల ప్రారంభంలో రెవెన్యూ మంత్రి ధర్మాన**

శ్రీకాకుళం,నవంబర్ 21(మేజర్న్యూస్) సాధనతోనే సత్ఫలితాలు వస్తాయని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద రావు తెలిపారు. 76 వ అంతర పాఠశాలల జోనల్ గ్రిగ్స్ పోటీలను కళింగ పట్నంలో మంత్రి ధర్మాన ప్రారంభించారు. వీటిని పోర్టు కళింగపట్నం శ్రీ బుద్ధా స్కూల్,జిల్లా పాఠశాల క్రీడా సంఘం



సంయుక్తంగా నిర్వహించింది. శ్రీకాకుళం, నరసన్నపేట నియోజవర్గాలకు చెందిన పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ క్రీడా స్పూర్తిని చాటాలన్నారు. క్రీడలు మనోల్లాసాన్ని ఇస్తాయని,శారీరక దృఢత్వంతో పాటే మనో వికాసానికి ఇవి దోహదపడతాయని చెప్పారు. క్రమం తప్పకుండా సాధన చేస్తే రేపటి వేళ జాతి గర్వించే స్థాయికి నేటి చిన్నారులు చేరుకోవచ్చని సూచించారు. గ్రామీణ క్రీడలకు ఈ రోజు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుంది అని అన్నారు. పోటీలలో గెలుపు ఓటములు సహజం అని,అందరికీ పతకాలు రాకపోవచ్చు కానీ పాల్గొనే గొప్ప అవకాశం లభించడం ఆనందదాయకమని చెప్పారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల జీవితాల్లో మధురానుభూతి ఇస్తాయని అన్నారు.తొలుత నిర్వాహకులను అభినందించారు.విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.పోటీలు ఈనెల 21 నుంచి 24 వరకూ సాగనున్నాయి.

## దళిత పక్షపాతి సీఎం జగన్

నరసన్నపేట నవంబర్ 21(మేజర్ న్యూస్ ): నరసన్నపేట వైఎస్ఆర్పిపి పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి దళిత నాయకుల నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో జలుమూరు, సారవకోట మండలాలకు సంబంధించి అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ గా నియమించబడిన గోందేల భారతమ్మ.కు శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడుతూ బలహీన వర్గాలకు,దళితులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ఇది ఒక నిదర్శనం అని అన్నారు..దళితుల పక్షపతి అని నిరూపించుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధన్య వాదములు తెలుపుతూ, నరసన్నపేట నియోజకవర్గ నాయకులు మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు ధర్మాన కృష్ణదాస్ ఆశీస్సులతో దళిత వర్గానికి పెద్దపీట వేసినందుకు ధన్యవాదములు తెలియజేశారు. వైయస్సార్సీపి యువ నాయకులుబీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ ధర్మాన కృష్ణ చైతన్య అండదండలతో ఈ గుర్తింపు లభించిందని అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలోని దళిత నాయకులందరికీ గౌరవం లభించేటట్లుగా గుర్తింపునిచ్చిన వైయస్ఆర్సీపీ పార్టీకి, దాసన్న నాయకత్వానికి ఎప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ కోటిపల్లి శ్రీను,గుగ్గిళ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ రామినాయుడు, పోలాకి మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు కళ్లేపల్లి లక్ష్మణ్, ఎంపీటీసీ నాగావంశం శ్రీనివాస్, నరసన్నపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ రామ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాముల అన్నదానానికి విరాళాలు ఇచ్చిన దాతలకు సన్మానం



పద్మనాభం, నవంబర్21,మేజర్ న్యూస్, మండలంలో మద్దిగ్రామంలో పల్లెగెడ్డ వద్ద నిర్మించిన శ్రీ ధర్మశాస్త సేవా పీఠంలో ఉన్న స్వామి మాలలు ధరించిన భక్తుల ఉచిత అన్నదానానికి విరాళాలు ఇచ్చిన దాతలకు పీఠం అధ్యక్షుడు, ఎంపీపీ.కె.రాబాంబు, పీఠం సభ్యులు సన్మాన కార్యక్రమం తలపెట్టారు. వచ్చేనెల ఇరవైవ తేదీ వరకు ఈపీఠంలో ప్రతిరోజు మధ్యాహ్నం సుమారు రెండు వందల మందికి ఉచిత అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. అయితే రోజుకొక దాతకు సన్మానం చేస్తున్నట్లు ఎంపీపీ.రాంబాబు చెప్పారు.

## ఆస్తులు,అంతస్తులు ఉన్నవారికే జగనన్న కాలనీలు, పేదవారికి లేవు



పద్మనాభం, నవంబర్ 21,మేజర్ న్యూస్: మండలంలో తునివలస గ్రామంలో సోమవారం రాత్రి సర్పంచ్ సుంకర పైడిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావును జగనన్న కాలనీలపై గ్రామ ప్తజలు నిలదీసారు. అయితే ముందుగా గ్రామంలో నిర్మించిన సుమారు 80 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం , రైతు భరోసా, వై.ఎస్.ఆర్.ఆరోగ్య కేంద్రంను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడప గడపకు తిరిగినపుడు గ్రామంలో ఉన్న ధనికులు, ఆస్తులు ,అంతస్తులు ఉన్నవారికే జగనన్న కాలనీలను ఇచ్చారని, పేదవారికి, అర్హులైన వారికి కాలనీలు ఇవ్వలేదని ప్రజలు ఎమ్మెల్యే అవంతని అడుగడుగున నిలదీసారు. అలాగే గ్రామంలో డ్రెయినేజీ లేక సి.సి. రోడ్లపై మురికినీరు పారడం వల్ల వ్యాదులు బారిన పడాలల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి డ్రెయినేజీ సమస్యను పరిష్కరించలేకపోయారని వారు వాపోయారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అవంతి మాట్లాడుతూ గ్రామంలో మిగిలి పోయిన వారికి రెండవ విడతలో కాలనీలు వస్తాయని, త్వరలోనే డ్రెయినేజీని నిర్మిస్తే నిర్మిస్తారని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుందర గిరిబాబు, ఎంపిటీసీ తహాశీల్దారు వేణుగోపాల్ ,నాయకులు బంగారప్పడు, బోలె అప్పలనాయుడు, పద్దు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖట్నం, నవంబర్ 21, మేజర్న్యూస్:-** విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ లో భారీ అగ్ని ప్రమాదంలో కాలిపోయిన బోట్ల యాజమాన్యాన్ని జగనన్న ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె ఆదివారం రాత్రి విశాఖ ఫిషింగ్ హార్బర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన బోట్లను ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసపల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆదివారం రాత్రి విశాఖ ఫిషింగ్ హార్బర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో చాలా బాధాకరమని, దాదాపు 40 బోట్లు కాలిపోయాయని, 30 నుండి 40 కోట్ల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. పోలీసు వారు ప్రభుత్వం సకాలంలో స్పందించి ప్రమాద స్థాయిని తగ్గించిందని తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీసు వారు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదానికి గల కారణాలను వెలికి తీసి ప్రమాదకానికి కారణమైన వ్యక్తులను శిక్షించాలని పోలీసులను కోరారు. అలాగే అగ్ని ప్రమాదంలో బోట్లు ను కోల్పోయిన బాధితులను వైయస్సార్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, బాధితులు ఆందోళన చెందాల్సిన పనిలేదని గత ప్రభుత్వం కాలంలో హుధూద్, తిత్లి లాంటి సంఘటన వలన చాలావరకు హార్బర్ లోని బోట్లు దెబ్బతిన్నాయని అప్పటి ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటామని నటించి నష్టపరిహారం ప్రకటించిదని, కానీ నష్టపాహారన్ని అందించలేదని తెలిపారు. జగనన్న ప్రభుత్వం మాట ఇస్తే మడమ తిప్పదని ప్రమాదంలో కాలిపోయిన బోట్ల యాజమాన్లకు పూర్తిస్థాయిలో జగనన్న ప్రభుత్వం ఆదుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలో కార్పొరేటర్లు చెన్న జానకిరామ్, వెల్లూరి భాస్కరరావు, తోట పద్మావతి, శ్రీవత్సల, కొండా రాజీవ్, భిఫెన్స్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# మారిటైమ్ బోర్డు మళ్ళీ కాయలకే

### నిజాయితీ, విధేయత, సమర్థతలకు మరోసారి పట్టం...



అక్కయ్యపాలెం, నవంబర్ 21, మేజర్న్యూస్:నిజాయితీ, విధేయత, సమర్థతలకు మరోసారి పట్టం కడుతూ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ గా కాయల వెంకటరెడ్డి రెండవసారి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన విభాగం ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులను విడుదల చేసింది. అంతకుముందు 2021 ఆగస్టు 11వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి మారిటైం బోర్డు చైర్మన్ గా కాయల వెంకటరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారుమారిటైమ్ బోర్డు చైర్మన్ గాఉత్తరాంధ్ర రియల్ ఎస్టేట్ రంగంలో రారాజుగా వెలుగొందుతున్న కె.వి.ఆర్. గ్రూప్ చైర్మన్ గా వ్యాపార రంగంలో ఊపిరి సలపనంత బిజీగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ చైర్మన్ గా మారిటైమ్ బోర్డు అభివృద్ధికి తద్వారా రాష్ట్ర అభివృద్ధికి కాయల వెంకటరెడ్డి నిరంతరం కృషి చేస్తూనే వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు మరియు వెంకటరెడ్డి నిరంతర శ్రమతో అతి తక్కువ కాలంలోనే ఆంధ్రప్రదేశ్ లో మారిటైం రంగం గణనీయమైన పురోగతిని సాధించింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కాయల వెంకటరెడ్డి హయాంలో రాష్ట్రంలో పోర్టులు మరియు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు మన రాష్ట్రంలో ఆరు పోర్టులు ఉండగా ఈయన హయాంలో మరో నాలుగు పోర్టుల నిర్మాణాలు మొదలయి వడివడిగా పనులు జరుగుతున్నాయి. మచిలీపట్నం, రామాయపట్నం భావనపాడు మూలపేటలలో సుమారు 20 వేల కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు పోర్టుల నిర్మాణాలను ప్రారంభించారు. నిర్మాణం పూర్తయితే స్థానికంగా అనేక మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడడమే కాక ఎగుమతుల ద్వారా రాష్ట్రానికి ఇతోధికంగా విదేశీ మారకద్రవ్యం కూడా సమకూరుతుంది.పోర్టుల నిర్మాణంతోపాటు మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపేందుకు గుడగట్లపాలెం, పూడిమడక, ఉప్పాడ, బియ్యపుతిప్ప, మచిలీపట్నం, నిజాంపట్నం, ఓడరేవు, కొత్తపట్నం, జువ్వలదిన్నెలలో 9 ఫిషింగ్ హార్బర్లు కూడా తయారవుతున్నాయి. ఇవి పూర్తయితే లక్షలాదిగా ఉన్న మత్స్యకారులు చేపల వేట నిమిత్తం గుజరాత్ కు ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా స్థానికంగానే వారికి ఉపాధి దొరుకుతుంది. ప్రస్తుతం నిర్మిస్తున్న పోర్టులను జాతీయ రహదారులు, రైలు మార్గాలను అనుసంధానం చేయడం మరియు పోర్టులకు అనుబంధంగా కొన్నిచోట్ల పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడం వలన ఈ పోర్టుల నిర్మాణం పూర్తయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపురేఖలే పూర్తిగా మారిపోతాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు.వేగంగా ఎదుగుతూ... ఎదిగిన కొద్ది ఒదుగుతూ. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో అతి సామాన్య కుటుంబంలో జన్మించారు కాయల వెంకటరెడ్డి. విద్యపై మక్కువతో కష్టపడి చదివి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు ఆయన. అనుకోకుండా వ్యాపారంగంలోకి ప్రవేశించిన ఈయన చిన్న స్థాయిలో మొదలయి విశాఖపట్నం, విజయనగరం కేంద్రాలుగా వ్యాపారరంగంలో ఇంతింతయి.. వటుడింతయి అన్నట్టుగా ఎదిగారు. ఈయన చైర్మన్ గా గల కె.వి.ఆర్.ఎస్టేట్స్ ఉత్తరాంధ్రలోనే రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామి సంస్థ. వ్యాపార రంగంలో తాను ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండడమే ఆయన తత్వం. తాను ఆర్థికంగా ఎదుగుతున్న కొద్దీ తన వారిని, తనను నమ్ముకున్న వారిని తనతో పాటే అభివృద్ధి పథంలోకి తీసుకువెలుతున్న అరుదైన వ్యక్తిత్వం ఆయనది.పార్టీ మనకు ఏమి ఇచ్చింది అన్నది ముఖ్యం కాదు.. పార్టీకి మనం ఏమి చేసామన్నదే ముఖ్యం...లిస్వతహాగానే కాంగ్రెస్ పార్టీ అభిమాని.. అంతకంటే ముఖ్యంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని కాయల వెంకటరెడ్డి. తన స్వగ్రామం మహేంద్రవాడలోను తన వ్యాపార సామ్రాజ్యానికి కేంద్ర బింధువయిన విజయనగరంలోను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తెర వెనుక కృషిచేసినా ఆయన ఏనాడూ ప్రత్యక్షంగా రాజకీయాల్లో పాల్గొన్నది లేదు. రాష్ట్ర ప్రతిపక్ష నేతగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేతగా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ఈయనను రాజకీయంగా వెలుగులోకి తెచ్చింది. 3648 కిలోమీటర్ల పాటు నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా సాగిన యాత్రకు గుర్తింపు చిహ్నంగా పాదయాత్ర ముగింపున ఇచ్ఛాపురంలో అంతే ఘనంగా పైలాన్ ను నిర్మించారు వెంకటరెడ్డి. ప్రతిపక్షంలో అప్పటి పరిస్థితులలో యోధానుయోధులే పైలాన్ నిర్మాణానికి సాహసించని క్రమంలో వెంకటరెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చి పైలాన్ నిర్మాణాన్ని తన భుజస్కందాలపై వేసుకొని కేవలం 30 రోజుల వ్యవధిలో రేయింబవళ్లు పనిచేయిస్తూ ఈఫిల్ టవర్ ను తలదన్నేలా అత్యద్భుతమైన పైలాన్ ను నిర్మించి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి మనసులో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. గడచిన శాసనసభ ఎన్నికలలో ఇచ్ఛాపురం నుంచి అభ్యర్థిత్వాన్ని ఆశించినా అధినేత సూచనతో వెనక్కు తగ్గారు. పార్టీలో చేరిన మరుసటి రోజునే ఆశించినది దక్కకపోతే అసంతృప్తివాదులుగా మారిపోతున్న రోజులివి. పార్టీకి ఎంతో సేవ చేసినా ఆశించిన సీటు దక్కకపోయినా నిరాశ చెందకుండా పార్టీ నాకేమీ ఇచ్చింది అని కాకుండా పార్టీకి నేనేమి చేశాను అన్ని ఆలోచనతోనే ఆ ఎన్నికలలో ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలలో అధినేత తనకు అప్పగించిన శాసనసభ అభ్యర్థులకు అన్ని రకాలుగానూ సహకరించి వారి విజయానికి బాటలు వేశారు వెంకటరెడ్డి. పార్టీ ఎన్ని ఘన విజయాలు సాధించినా విశాఖ నగరంలో మాత్రం పార్టీకి ఎప్పుడూ గడ్డు పరిస్థితులే. అయితే నగరపాలక సంస్థ ఎన్నికలలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడిగా పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను అంతే బాధ్యతగా నిర్వర్తించి నియోజకవర్గంలోని 17 డివిజన్లకు గాను 15 డివిజన్లలో విజయకేతనం ఎగురవేయించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను మహావిశాఖ నగరపాలక సంస్థపై ఎగురవేయించడంలో వెంకటరెడ్డి కీలకపాత్ర వహించారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పార్టీకి మరీ ముఖ్యంగా అధినేతకు విశ్వాసపాత్రుడిగా వెంకటరెడ్డి అందించిన సేవలను పార్టీ అదిష్టానం కూడా అంతే ఘనంగా గుర్తించింది. రాష్ట్రంలోని కార్పోరేషన్లు అన్నింటిలోనూ అతి ముఖ్యమయినది కావడంతో ఎంతోమంది హేమాహేమీలు ఆశించినా మారిటైమ్ బోర్డు పీఠం ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో వెంకటరెడ్డికే దక్కింది. పార్టీ తనకు అవకాశం కల్పించినా.. కల్పించకపోయినా క్రమశిక్షణ గల సైనికుడిగా పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను తూచ తప్పకుండా నిర్వర్తిస్తూ అధినేతకు విధేయుడిగా.. నిజాయితీగా సమర్థంగా తన బాధ్యతలను నిర్వర్తించినందుకు గుర్తింపుగానే మరో మారు మారిటైం బోర్డు పదవి లభించింది అనడంలో సందేహం లేదు.

## రేపు దక్షిణ నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్ర

### పార్టీ శ్రేణులంతా కలిసి విజయవంతం చేయండి

### వైకాపా జిల్లా అధ్యక్షులు కోలా గురువులు



**విశాఖట్నం, నవంబర్ 21, మేజర్న్యూస్:**విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలో బుధవారం జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైకాపా జిల్లా అధ్యక్షులు కోలా గురువులు కోరారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ యాత్రలో భాగంగా మధ్యాహ్నం 12.30 గంటలకు డైమండ్ పార్క్ జంక్షన్ వద్ద నుండి బైక్ ర్యాలి ప్రారంభమవుతుందని చెప్పారు. మధ్యాహ్నం 2:30 గంటలకు సిహెర్స్ జంక్షన్ లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వై.వి సుబ్బా రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, బూడి ముత్యాల నాయుడు, స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రులు విడుదల రజిని, గుడివాడ అమర్నాథ్, సీదిరి అప్పలరాజు, సిహెచ్ శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ, ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ , నగర మేయర్ హరి వెంకట కుమారి, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ,శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు , శాసన సభ్యులు , సమన్వయ కర్తలు, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ పరిశీలకులతో పాటు జిల్లా లో గల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటారని కోలా గురువులు ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గల కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, జిల్లా కమిటీ సభ్యులు, వార్డ్ ఇంచార్జి లు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలంతా పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోలా గురువులు ఆ ప్రకటనలో కోరారు

# ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి

### - మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ జీవి - మాజీ కార్పొరేటర్ జగ్గు పిల్ల అప్పలరాజు




ఆరిలోవ, నవంబర్ 21, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 10 వ వార్డు రాజీవ్ నగర్ లో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని వార్డు ఇంచార్జ్ జగుపిల్ల జయ అప్పలరాజు ఆధ్వర్యంలో 22 సచివాలయంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ జీవీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ విశాఖ ఫిషింగ్ హార్బర్ లో జరిగిన అగ్నిప్రమాదపు బాధితులకు 80 శాతం నష్టిపరహారాన్ని తక్షణమే చెల్లించేందుకు జిల్లా అధికారులకు ఆదేశించారని, ప్రజలకు అండగా నిలబడే ఇలాంటి ముఖ్యమంత్రి ని గెలిపించుకొని మనం రుణం తీర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని ఉద్దేశించి సచివాలయ కన్వీనర్లకు , బియ్యాలకు వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు గృహసారథులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ డైరెక్టర్ కె.ఆర్ పాత్రుడు ,రెవెన్యూ స్పెషల్ ఆఫీసర్ రమేష్, సి ఓ నాగమణి, 22వ సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు సంపత్, కుమారి, రత్తయ్య, మాచిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ



**గాజువాక నవంబర్ 21 మేజర్న్యూస్:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు గంగవరం రామాలయం సామాజిక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విశాఖ ఫిస్సింగ్ హార్బర్ లో అగ్ని ప్రమాదం జరగడం బాధాకరమని అన్నారు. నలభై బోట్లు పూర్తిగా కాలిపోయి మత్స్యకారుల జీవితాల్లో తీవ్ర విషాదం నింపిందని సపమారు యాభై కోట్ల ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఏటా గంగవరంలో మత్స్యకారుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా రావడం వలన సాదాసీదాగా ఈ సంవత్సరం జరుపుకున్నామని తెలిపారు. అనంతరం మహిళలకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గరికిన పైడిరాజు మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు వార్డు అధ్యక్షురాలు గరికిన మాధవి నాయకులు రాదు తదితరులు పాల్గొన్నారు.

## మెగాఉచిత దంత వైద్య శిబిరం




ఆనందపురం.నవంబర్ 21. మేజర్ న్యూస్ మండలంలోని సొంట్యం పరిధిలో ఉన్న నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం మింది వానిపాలెం గ్రామంలో ప్రైవేట్ కళాశాల సహకారంతో మెగా ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సుమారు 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, ఎన్ ఎస్ ఎస్ పి ఓ హరగోపాల్, స్థానిక సర్పంచ్ లెంక రాంబాబు, కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ డైరెక్టర్ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



గాజువాక ,నవంబర్ 21, మేజర్ న్యూస్ : నిత్యం తమ వృత్తిలో ప్రజలకు సేవతో పాటుగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాగా నిరంతరం పని చేస్తున్న పాత్రికేయులు పర్యావరణం పై దృష్టి సారించాలని గొంప సాహితీ వినూత్నంగా ఆలోచించింది.విజ్ఞాన్ హై స్కూల్ లో ఆరో తరగతి చదువుతున్న గొంప సాహితీ సహజంగా పర్యావరణ ప్రేమికురాలు. సాహితి తన పుట్టినరోజు నాడు పర్యావరణ పరిరక్షణ కు ఉపయోగపడాలని పాత్రికేయులతో మొక్కలు నాటించి అనంతరం వారికి మొక్కలను అందించింది ఈ సందర్భంగా సాహితి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకం ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యలను పత్రికలు మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడే పాత్రికేయులు పర్యావరణానికి పరిరక్షణకు కృషి చేయాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలని పత్రికల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు ఈ కార్యక్రమంలో గాజువాక హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు విజయ ప్రశాంతి. అదిల్ పాత్రికేయులు కృష్ణ. శ్రీను. సునీల్.సురేష్. శంకర్. వాసు. అర్జున్. తదితరులు పాల్గొన్నారు

## దీన దయాళ్ టెస్ట్‌కు విద్యార్థులు ఎంపిక




ఆనందపురం.నవంబర్ 21. మేజర్ న్యూస్ : దీన దయాళ్ స్పార్స్ యోజన తొలి లెవెల్ స్కాలర్షిప్ టెస్టుకు ఆనందపురం గ్రామంలో గల శ్రీ భారతీ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కొట్యాడ దీపిక, కలగ. వరుణ్ అవినాష్, గండ్రేటి సురేంద్ర నాయుడు లు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ దొంతల రామారావు చెప్పారు. జిల్లాలో నలుగురు విద్యార్థులు మాత్రమే ఎంపిక కాగా అందులో ముగ్గురు విద్యార్థులు తమ పాఠశాల వారేనని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను దొంతల రామారావు తో పాటు ప్రిన్సిపాల్ ఎద్దు కృష్ణ, ఎర్రారావు మాస్టారు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆస్తి పన్ను చెల్లించలేదని భవనం సీజ్



**గాజువాక, నవంబర్ 21, మేజర్న్యూస్:**గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించలేదని గాజువాక చైతన్యనగర్లో అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఓ ప్రయివేటు కళాశాల కార్యాలయాన్ని సోమవారం జీవీఎంసీ రెవెన్యూ బృందాలు భవనాన్ని సీజ్ చేశారు. జీవీఎంసీ జోన్ 6 గాజువాక జోనల్ కార్యాలయం పరిధిలో చైతన్య నగర్ లో ఓ భవనంలో కళాశాలను నిర్వహిస్తున్న యాజమాన్యం భవన యజమాని రూ.6.58 లక్షల పన్ను బకాయిలు ఉండడంతో పలుమార్లు డిమాండు నోటీ సులు, జప్తు నోటీసును జీవీఎంసీ రెవెన్యూ అధికారులు లిచ్చినా స్పందించకపోవడంతో సీజ్ చేసినట్లు జోన్-6 రెవెన్యూ అధికారి రామనారాయణ తెలిపారు. జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సీహెచ్ సత్యనా రాయణ, ఆర్వో శ్రీకాంత్, ఆర్ఐలు రెడ్డి మోహన్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం వాటర్ ట్యాంక్ స్థలాన్ని పరిశీలించిన అర్.డీ.ఓ..

మర్రిపాలెం,**నవంబర్ 21, మేజర్న్యూస్** జీ.వి.ఎం.సి 53 వార్డు మర్రిపాలెం పరిధిలోని లో వాటర్ టాంక్ వద్ద గల పెంటకోస్టల్ చర్చ్ రైల్వే క్వార్టర్స్ మధ్య ఉన్న స్థలాన్ని, విశాఖ అర్ డీ ఓ మంగళవారం పరిశీలించారు. చర్చికి వెళ్ళే స్థలం రైల్వే ది కావడంతో ఈ అంశాన్ని చర్చి వర్గాలు అర్ డీ ఓ దృష్టికి తీసుకువెళ్ళారు. స్థలాన్ని పరిశీలించిన అర్ డీ ఓ స్థలం రైల్వే కి చెందింది అని, దీనిపై నిర్ణయం తీసుకునే అధికారం రైల్వే డీ అర్ ఎం కి ఉందని స్పష్టం చేశారు. ఈ అంశంపై డీ అర్ ఎం నీ కలిసి రహదారి కి సంబంధిత సమస్య విషయాన్ని తాము ఎదురుకుంటున్న ఇబ్బందీని, డీ అర్ ఎం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు, గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను రైల్వే తో చర్చి వర్గాలు జరిపిన చర్చల అంశాన్ని డీ అర్ ఎం కి వివరించాలని తెలిపారు.

# ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### గృహ నిర్మాణాల పురోగతిపై వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున.

విశాఖపట్నం, నవంబర్ 21,మేజర్ న్యూస్: జిల్లాలో జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం విఎమ్ఆర్డిఏ కార్యాలయం నుండి హౌసింగ్ మరియు విఎమ్ఆర్డిఏ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జిల్లాలోని జగనన్న లేఅవుట్లలో ఇండ్ల నిర్మాణ ప్రగతిపై వెబెక్స్ ద్వారా జివిఎంసి కమీషనర్ , ఆర్ బ్ల్యూఎస్ ఎస్ఈ , హౌసింగ్ డీఈలు, ఏఈలు , జివిఎంసి జోనల్ కమీషనర్లు , అన్ని మండలాల ఎంపిడిఓలు తో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణం వేగాన్ని పెంచాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షలో ఇళ్ల నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు పై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో సకాలంలో ఇళ్ల నిర్మాణం జరిగేలా ప్రణాళికలు చేయాలని సమీక్షలో పాల్గొన్న అధికారులను ఆయన ఆదేశించారు. పని ప్రారంభించిన ప్రతి ఇంటికి బ్యాంక్ అకౌంట్ లు ఓపెన్ చేసి ఆన్లైన్ లో అప్డేట్ చేయాలన్నారు.ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాల స్టేజి అప్డేషన్ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంట్ లను లేఅవుట్లకు ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని , లేబర్ సమస్య లేకుండా చూడాలని , సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు . నిర్మాణాలు పూర్తి చేసిన ఇండ్లకు కరెంట్ అందించాలని , ఆ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని ఈపిడిసిఎల్ ఎస్.ఈ ని ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు కాలనీల్లో మంచినీటి కుళాయి సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. సోక్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. కాలనీ ముఖ ద్వారా ఆర్చ్ ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏజెన్సీలకు తెలిపారు. స్టేజ్ అప్డేట్ ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. సచివాలయ ఎమినిటీస్, ఇంజనీరింగ్ సిబ్బంది ఇండ్ల నిర్మాణం పై ఫోకస్ చేయాలని అన్నారు. పనులను వేగవంతం చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో రెగ్యులర్గా పర్యటించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించి పనిచేయాలన్నారు. ఈ వెబెక్స్ సమావేశంలో జివిఎంసి కమీషనర్ సీఎం సాయి కాంత్ వర్మ , హౌసింగ్ పిడి అఖిల ,విఎమ్ఆర్డిఏ, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నతి పథకం ద్వారా ఉపాధికూలీల పిల్లలకు ఉద్యోగాలు :ఏపీవో ఎరకయ్య.



**మునగపాక, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ఉన్నతి పథకం ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే పథకం అమలు జరుగుతుందని దీనిని ఉపయోగించుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఎరకయ్య తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ మంగళవారం సర్పంచ్ కర్రి అప్పయ్యమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏపీవో ఎరకయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబీకులలో ఎవరైనా నిరుద్యోగ యువత ఉంటే వారికి ప్రభుత్వం మూడు నెలలపాటు శిక్షణఇచ్చి, ఈ శిక్షణలో ఉచిత భోజన సదుపాయం, అనంతరం 25 వేల రూపాయల స్టయిఫండ్ అనంతరం జరిగే జాబ్ మేళాలో ఉద్యోగం కూడా కల్పించబడుతుందని తెలియజేశారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ వందరోజుల పని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కొబ్బరి మొక్కలు నాటుకునే రైతులు పేర్లను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది ఉపాధి కూలీల సహకారంతో సామాజికపటము వనరుల పటము సీజనల్ పఠము వేసి గ్రామస్తులకు ప్లానింగ్ గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ సంధ్యారాణి అసిస్టెంట్ కర్రి రాము, కర్రి వెంకట సత్యనారాయణ, కార్యదర్శి వెంకట బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న మునగపాక హై స్కూల్ పూర్వ విద్యార్థుల బ్యాచ్‌లు



**మునగపాక, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కష్టాల్లో ఉన్న తమ తోటి మిత్రులను, వారి కుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటున్నారు. గతంలో ఇటీవల అనేక సంఘటనలు జరిగాయి. ప్రస్తుతం 1980లో మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న బ్యాచ్ లో హరిపాలెం గ్రామానికి చెందిన బూడిద అమరేశ్వర రావు కరోనా సమయంలో మరణించాడు. ఆ సమయంలోనే పూర్వ విద్యార్థులు అతని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు. ఇటీవల అతని కుమారుడు బూడిద సందీప్ కు రవణమ్మతో కలిపి వివాహం జరిగింది. ఈ వివాహం అన్నవరం సత్యనారాయణ మూర్తి గెస్ట్ హౌస్ లో ఈనెల 18న జరిగింది. ఈ వేదికను కూడా ఈ బ్యాచ్ లో ఒకరైన బుద్ధ వెంకటరాము సమకూర్చారు. వివాహనంతరం రిసెప్షన్ హరిపాలెం లో ఏర్పాటు చేశారు. దీంతో 1980లో మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మరణించిన అమరేశ్వరరావు భార్య బూడిద శాంతి దేవిని, కొత్తగా పెళ్లయిన బూడిద సందీప్ రవణమ్మ దంపతులను ఆశీర్వదించి ఆర్థిక సహాయంగా 30 వేల రూపాయలను అందజేసి తమ స్నేహ గుణాన్ని చాటుకున్నారు. తమతో చదువుకున్న విద్యార్థులతో పాటు అప్పట్లో ఉపాధ్యాయుడైన శిష్లా తమ్మి రాజు కూడా వీరి సహాయంలో చేయగలిపారు. ఈ కార్యక్రమంలో ఆడారి నాగేశ్వరరావు నకిన శంకర్రావు కర్రీ ఆది నాగేశ్వరరావు సూరిశెట్టి శ్రీనివాస్ దొడ్డి పరదేశి రావు బుద్ధ వెంకటరాము కే అనంతరావు ఉన్నారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడుకు సన్మానం



**గొలుగొండ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం జోగుంపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై పాకలపాడు హైస్కూల్‌కు వెళుతున్న క్రాఫ్ట్ ఉపధ్యాయుడు చంద్రశేఖర్‌నాయుడును మంగళవారం ప్రధానోపాధ్యాయులు సరోజిని ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాలలో సుమారు 11 ఏళ్ళ పాటు సేవలందించిన అయనకు పాఠశాల తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, బి.అప్పారావు, శ్రీనివా సరావు, యు.భ్రమరాంభిక దేవి, బాబురావు, రవీంద్ర, ఆర్.శ్రీనివాసరావు, భ్రమరాంభిక, బానుచందర్, సత్యనారాయణ, కె.శంకర్రావు, బి.లోవరాజు, చిరంజీవి,చైతన్య, రవి, రమేష్ తదితర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కులగణనపై సిబ్బందికి అవగాహన



**మాకవరపాలెం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాలతో త్వరలో ప్రారంభం కానున్న కులగణనపై మాకవరపాలెం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఒ సీతామహాలక్ష్మీ అధ్యక్షతన మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని విద్య, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వీరికి కుల గణనపై సర్వే చేసే విధానాన్ని ఎంపిడిఒ అవగాహన కల్పించారు.

## నూతన సాంకేతిక పద్ధతుల గురించి తెలుసుకోవాలి

### మైక్రో ఇరిగేషన్ పిడి జీవీ లక్ష్మి



**మునగపాక, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** వ్యవసాయం ఉద్యానవన పంటల సాగులో నూతనంగా వస్తున్న విధానాల గురించి తెలుసుకోవడం ద్వారా దిగుబడులు పెంచి ఆదాయం పెంచుకోవచ్చునని జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి జీవీ లక్ష్మీ అన్నారు. గంగాదేవి పేట గ్రామంలో మల్ల సాంబశివరావు ఆయిల్ ఫామ్ తోటలో ఎరువుల యాజమాన్యం, ఆమ్ల చికిత్స విధానంపై మంగళవారం అవగాహన సదస్సు కల్పించారు. ఈ సదస్సులో డ్రిప్పు పద్ధతి విధానం, మోతాదు, వినియోగం, ప్రభుత్వ సబ్సిడీ, పంటల సాగు విధానం, పంటల ప్రకారంమోతాదు వివరాలను రైతులకు తెలియజేశారు. ఆయిల్ ఫామ్ రైతుల సందేహాలకు సమాధానాలు చెప్పారు ఈ కార్యక్రమంలో నెట్ ఫార్మ్ అగ్రానమిస్ట్ సుబ్బారావు నెట్ఫామ్ డి సి ఓ ఎం ఐ ఏ ఓ రజిత పతంజలి ఆయిల్ ఫామ్ సూపర్వైజర్ ఆడారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ కమిటీ సభ్యునిగా సీనియర్ జర్నలిస్ట్ బ్రహ్మాలింగస్వామి



**నర్సీపట్నం, నవంబరు 21, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యునిగి సీనియర్ జర్నలిస్ట్ ఉద్యమ నేత చుక్కల బ్రహ్మాలింగస్వామిని ప్రభుత్వం నియమించింది. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వుండే ఈ కమిటీలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు సభ్యులుగా వుంటారు. ఈ కమిటీ జిల్లాలోని ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష జరుపుతుంది. ఈ కమిటీ మొదటి సమావేశం ఈ నెల 24వ తేదీ శుక్రవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఆహ్వాన పత్రాన్ని మంగళవారం నర్సీపట్నం తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు ఓ.చందన స్వయంగా స్వామికి అందజేశారు.

## ఎం.వి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడవ విడత మహిళా సమ్మేళనం కార్యక్రమం

### - నిత్యావసర సరుకులు పంపిణీ - ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముత్యాల వెంకటేశ్వరరావు తనయులు ముత్యాల సతీష్ , ముత్యాల రాజేష్

**మునగపాక, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** జిల్లావాసులు సుభిక్షంగా సురక్షంగా ఉండాలనే ఉదేశ్యంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ముత్యాల ఇండస్ట్రీస్ ఆఫ్ కంపెనీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) సేవలు అమోఘమని స్థానిక మహిళలు ప్రశంసించారు. దీనిలో భాగంగా మంగళవారం మునగపాక, గ్రామంలో నిర్వహించిన మహిళా సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయులు ముత్యాల సతీష్ బాబు, ముత్యాల రాజేష్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలకు ఆటల పోటీలు, నిత్యవసర వస్తువులను ముత్యాల సతీష్ - రాజేష్ ఆధ్వర్యం లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదమ్ములు మాట్లాడుతూ, ఎంవిఆర్ ట్రస్ట్ అనేది జిల్లావాసులకు ఒక వరమని, నాన్నగారు మన ప్రాంతవాసులను, తన కుటుంబ సభ్యులుగా భావించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, వాటి కొరకు మీరు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై, మనందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మనకి అండ దండ లుగా నిలుస్తున్న నాన్నగారిని మీరందరూ ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్న నాన్నగారికి మీయొక్క సపోర్ట్



కావాలన్నారు. ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబులెన్స్ సర్వీసులు, ఉచిత నిత్య తీర్థయాత్రలు, మెడికల్ క్యాంపులో వంటివి మీ యొక్క ఆధారా భిమానులతో నిరంతరం కొనసాగుతు న్నాయన్నారు. ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయనకు కొడుకులుగా పుట్టడం మా పూర్వజన సుకృతమన్నారు. ఈ మేరకు అన్నదమ్ములను స్థానిక మహిళలు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునగపాక గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు ట్రస్ట్ సభ్యులు యువసేన సభ్యులు సంజు బాబు టీం తో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రలా..తుస్సుయాత్రలా..!

### జనసేన మండల ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్



**మునగపాక, నవంబర్ 21, మేజర్ న్యూస్:** అధికార పార్టీ చేపట్టిన బస్సు యాత్రలు తుస్ యాత్రలుగా మారిపోతున్నాయని జనసేన మండల ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్ ఆరోపించారు. నియోజకవర్గంలో సామాజిక బస్సు యాత్ర పేరుతో జరిగిన కార్యక్రమానికి జనాల నుండి స్పందన లేకపోవడంతో డ్వాక్రా మహిళలను, ఉపాధి కూలీలను బలవంతంగా వాహనాలపై తీసుకువెళ్లారన్నారు. యువకులకు డబ్బులు ఇచ్చి ఈ యాత్రకు రప్పించుకున్నారని ఆరోపించారు. సంవత్సరాల తరబడి అచ్యుతాపురం అనకాపల్లి రోడ్డుకు మరమ్మ తులు చేయలేకపోతున్నారని ఈ సమయంలో తిరిగి బస్సు యాత్రలని, అభివృద్ధి చేసేసామని గొప్పలు చెప్పుకోవడమేమిటిని ఆయన ఆరోపించారు. గతంలో ఈ రోడ్ల మరమ్మతుల కోసం లక్షలు, కోట్లు మంజూరయ్యాలని ప్రకటనలు ఇచ్చారని ఆ డబ్బులు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మీకు చేతకాక నిధులు రాబట్టలేక పోయారా, వచ్చిన నిధులను దారి మళ్ళించారా అని జనాలు పలు అనుమానాలు పడుతున్నారన్నారు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గం ప్రజలపై అభిమానం ఉంటే అధికార పార్టీ ప్రతినిధులుగా ఉన్న వారు తక్షణమే అచ్యుతా పురం అనకాపల్లి రోడ్డుకు మరమ్మతులు చేయించి ప్రయాణికులు ప్రాణాలు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అగ్నికి ఆహుతి అయిన చిన్నారి నిత్య తల్లి కుటుంబానికి చేయూత వారియర్స్ సాయం



**చింతపల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీ లో అగ్ని ప్రమాదంలో విధి ఆడిన వింత నాటకంలో అగ్నికి ఆహుతి అయిన చిన్నారి నిత్య తల్లి కుటుంబానికి చేయూత వారియర్స్ కుటుంబం నుంచి దాతల సహాయ సహకారాలతో సేకరించిన నిత్యావసర సరుకులను నేరుగా వెళ్లి అందజేయడం జరిగింది. నగదు రూపంలో 3000 వేల రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేయూత వారియర్స్ కుటుంబ సభ్యులు, దూనబోయిన రమణ, ఇమ్మంది మోదగిరి, కిముడు బిలాస్కర్, సాగిన జగన్, షేక్. ఉమర్, మాదబత్తుల అరుణ్, కటారీ సత్యనారాయణ, దేపూరి పండు, మహేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సెటిల్మెంట్ ఫెయిర్ అడంగల్ సవరించి గిరిజనులకు పట్టాలు ఇవ్వాలి

### వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు కొండలరావు

**రావికమతం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం అమలులో ఉన్న సెటిల్మెంట్ ఫైర్ అడంగల్ తయారు కాలములో జరిగిన పొరపాటు వలన 60 మంది గిరిజనులు నేటికీ సాగు భూములకు పట్టాలు లేక ప్రభుత్వ రాయితీలు పొందలేకపోతున్నారని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు ఆవేదన వ్యక్తం చేశారు మంగళవారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ మాడుగుల మండలం ఎల్ పొన్నవోలు గ్రామం సర్వేనెంబర్ 47 లో 199 ఎకరాల సాగుభూమి 1956 లో రూపుదిద్దుకున్న సెటిల్మెంట్ ఫెయిర్ అడంగల్ లో నది పోరంబోకుగా నమోదయిందన్నారు. ఫలితంగా ఈ భూమిని సాగు చేస్తున్న సుమారు 60 మంది గిరిజనులుకు నేటికీ పట్టాలు లేవని, ప్రభుత్వ రాయితీలు పొందలేకపోతున్నారని తెలియజేశారు. సాగు భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు లేకపోవడంతో వ్యవసాయ పెట్టుబడులకు బ్యాంకు లు రుణాలు ఇచ్చేందుకు నిరాకరించడంతో వ్యాపారి నుంచి అధిక వడ్డీలకు రుణాలు తీసుకుంటూ ఈ రైతులు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు వాస్తవానికి ఈ భూములు శారదా నది ఒడ్డుకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయన్నాప్పటికీ నది పోరంబోకుగా ఆక్షేపించారు ఇదే విషయాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే జరిపి వాస్తవాలు గుర్తించి సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని గత కొంతకాలంగా తమ సంఘం తరపున మాడుగుల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నామన్నారు అయినప్పటికీ ఎటువంటి స్పందన లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూలై నెలలో ఈ భూముల్లో సాగు చేస్తున్న గిరిజనులు నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి వాస్తవాలను గుర్తించాలని డిమాండ్ చేశారన్నారు ఈ మేరకు నర్సీపట్నం ఆర్డీఓ జయరాం మాడుగుల రెవెన్యూ సర్వే అధికారులు సంయుక్తంగా అక్టోబర్ నెలలో నది పోరంపోకుగా సెటిల్మెంట్ ఫెయిర్ అడంగల్ లో నమోదై బాధిత రైతులు సాగు చేస్తున్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు కూడా విస్మయం వ్యక్తం చేశారనీ కొండలరావు తెలిపారు . నది తీరం ఈ భూములకు దూరంగా ఉందని గుర్తించారు. అయితే శారదా నది ఉప్పొంగిన నేపథ్యంలో ఈ భూములకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నది లేనిది ? ఇరిగేషన్ శాఖ అధికారుల నివేదిక కోరుతామని ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆర్డీవో జయరాం హామీ ఇచ్చారని ఆయన తెలిపారు ప్రస్తుతం ఈ నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని వివరించారు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకున్న మన ప్రభుత్వాలు సాంకేతిక పరిజ్ఞానం అంతగా అందుబాటులో లేని రవాణా సౌకర్యం కూడా లేని కాలం1956లో తయారుచేసిన సెటిల్మెంట్ ఫెయిర్ అడంగలలో తప్పులను సవరించి గిరిజను లకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## గరుగుబిల్లిలో నగర సంకీర్తన కార్యక్రమం

### సాయి భక్తులు ఆధ్వర్యంలో కార్యక్రమం

**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రములో శ్రీ షిరిడి సాయిబాబా భక్తులు కార్తీక మాసం సందర్భంగా గ్రామంలోని ఆయా వీధుల్లో నగర సంకీర్తన కార్యక్రమమును నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు వేకువజాము నుంచి గ్రామంలోని ఆయా వీధుల్లో భజన చేసుకుంటూ నగర సంకీర్తన కార్యక్రమమును నిర్వహిస్తున్నారు. ఈ సంద ర్భముగా శ్రీషిరిడిసాయిబాబా ఆలయము నుంచి గ్రామంలోని ఆయావీధులలో సాయి భక్తులు భజన చేసుకుంటూ నగర సంకీర్తన కార్యక్రమంను కార్తీక మాసం ప్రారంభం నుండి పోలిపాడ్యమి వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు సంఖ్యలో పాల్గొంటున్నారు.

## దళిత యువకుడు దాడి కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్



**రావికమతం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో మర్రి వలస గ్రామంలో ఈ నెల 16న జరిగిన దళిత యువకుడు దాడి కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు తమ రెడ్డి వంశీకృష్ణ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించా మని అనకా పల్లి డిఎస్పి సుబ్బరాజు తెలిపారు. మంగళవారం కొత్తకోట సర్కిల్ కార్యాల యం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మర్రి వలస గ్రామంలో సెల్ ఫోన్ చోరీ కి సంబంధించి గ్రామానికి చెందిన దళిత యువకుడు వారా కన్నయ్య అలియస్ నాయుడుకు ఇదే గ్రామానికి చెందిన తమ్మిరె డ్డి వంశీకృష్ణ మధ్య ఈనెల 16 న తలెత్తిన వివాదంలో కన్నయ్య పై దాడి జరిగి న విషయం తెలిసిందేనన్నారు ఈ దాడిలో పాల్గొన్న నలుగురును గుర్తించి అదుపు లోకి తీసుకొని ముగ్గురుని ఆదివారం అరెస్ట్ చేసిన విషయం కూడా తెలిసింద న్నారు. ఆనాడు ప్రధాన నిందితుడు వంశీకృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నం దున అక్కడే పోలీస్ కస్టడీలో ఉన్నారని చెప్పారు గాయాలు తగ్గినందున మంగళ వారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపేమని ఆయన తెలిపారు ఈ సమావేశంలో కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు రోలుగుంట ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

## ప్రజలకల నెరవేరనుంది

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం జలజీవన్ మిషన్ కార్యక్రమం కింద ఏర్పాటుచేసిన ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ద్వారా తాగునీరు అందించి ప్రజల కల నెరవేర్చనుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని దత్తివలస, గ్రామంలో విస్తృతంగా జలజీవన్ మిషన్ పనులను మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇప్పటి వరకు లక్ష్యం మేరకు ఏర్పాటు చేసిన మంచినీటి కొళాయిలు, పూర్తికావాల్సిన పనుల వివరాలను ఆర్డబ్ల్యూస్ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ట్యాంక్ నింపే నీటి సౌలభ్యం, సంపు నుండి పైప్ లైన్ ల ద్వారా నీటి సరఫరా పరిశీలించారు. మంచినీటి కుళాయిలకు ఏర్పాటు చేసిన ట్యాప్ ల నాణ్యతను తనిఖీ చేశారు. ఇంటింటికి మంచినీటి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా ఎలా ఉందని, ఇబ్బందులు ఏమైనా ఉన్నయా అని మహిళలకు కలెక్టర్ ప్రశ్నించగా తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయడం వలన తాగునీటి సమస్యలు తీరాయని, అవసరాల మేరకు తాగునీరు అందుతుందని బదులివ్వడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. టి . కె. రాజపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ పనులను పరిశీలించి వచ్చే డిసెంబర్ లోగా పనులను పూర్తి చేసి గుత్తేదారు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనులలో నాణ్యతాపరంగా లోపం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రణాళికా బద్ధంగా పనిచేసి ఇంటింటికి కుళాయిలను అమర్చాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి గ్రామీణ సరఫరా ఇంజనీరింగ్ అధికారి ఓ ప్రభాకర రావు, మండల ఆర్డబ్ల్యూఎస్ జేఈ గోపి గౌరిశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న తోనే ఉజ్వల భవిష్యత్తు

### - విజయవంతంగా వైఏపినీడ్ జగన్ కార్యక్రమం -ఎంపీపీ రామారావు, జెడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** జగనన్న తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా దీన్ని గుర్తించి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేసేందుకు సిద్ధం కావాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు కోరారు. ప్రస్తుతం గ్రామ సచివాలయాల పరిధిలో చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావా లంటే,ప్రజలకు జగనన్న ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యముగా మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ సచివాలయం పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూ సంక్షేమ ఫలాల వల్ల అన్ని వర్గాల ప్రజల జీవితాలు మెరుగయ్యా యని మళ్లీ జగనే ముఖ్యమంత్రి అయితే ప్రజల జీవితాలు మరింత మెరుగవు తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలోని తెలుగుదేశం ప్రభు త్వం పాల నకు, ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడా ను గమ నించాలని అదేవిధంగా మేలు జరిగిందంటేనే వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిం చాలని ప్రజలను కోరారు. సంక్షేమమే అభివృద్ధి అని నిరూపించి, విద్య,వైద్య రంగా లలో విప్లవాత్మక మార్పులతో మేలు చేసిన జగన్మోహన రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా ఆశీర్వదించాలని పేర్కొన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో బడుగుల రాజ్యాన్ని స్థాపించారన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వనన్ని పదవులు పథకాలు అందించారన్నారు. ఆయా వర్గాలు వారు ఎల్లవేళలా సంతోషం గా ఉండాలంటే మళ్ళీ జగన్ సీఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, గులిపల్లి శ్రీనివాసునాయుడు, గ్రామసచివాలయాల ఎం ఎల్ ఓ పెరుమాళ్ళ వాసుఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేత

### ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** పార్టీలక తీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామములో మంగళవారం మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయాల పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన సంక్షేమ పథకాలు బోర్డు ఆవిష్కరణతో పాటు జెండాను ఎగురువేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము అందించలేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. అలాంటి నాయకుడు సీఎంగా ఉంటే ప్రతి ఇల్లు సుభిక్షంగా ఉంటుందన్నారు. ఇచ్చిన మాట కన్నా ఎక్కువ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయ ఏవో నాలి అర్జునరావు, ఈవోపీఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పల పెదకోటేశ్వ రరావు,గ్రామ సచివాలయాల ఎంఎల్ఓ పెరుమాళ్ళ వాసు ఆచారి,తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవారి కి ప్రత్యేక పూజలు



**కొత్తవలస, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** పంచాయతీ పరిధిలో ని గ్రామానికి వెళ్లే రహదారి లోఉన్న మరిడి మాంబ ఆలయం లో మంగళవారం ఉదయం మాలధారణ వేసుకొని ఉన్న అయ్యప్ప స్వామి భక్తులుప్రత్యేక పూజ లు నిర్వహించరు. గురుస్వాములు శ్రీను.స్వామి అమ్మవారి భక్తి పాటలు పాడుతూ పలువురుని అలరింప చేశారు అనంతరం మంగళ హారతులు ఇస్తూ పరవశిం చిపోయారు ప్రతిరోజు 40 రోజులపాటు అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో మహత్తర భాగ్యమని గురుస్వాములు అన్నారు ఇలా ప్రతిరోజు దర్శించుకోవడం వల్ల అమ్మవారు ఆశీస్సులతో అందరము బాగుంటామని స్వాములు తెలియజేశారు దర్శించుకున్న వారిలో శ్రుపంతులు.శ్రీను. ఆకుల శ్రీనివాసరావు. వాసుదేవరావు. నానీ. భవిరి శెట్టిరాంబాబు. చిన్న అప్పలరాజు నాగరాజు రాంబాబు స్వాములు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారు ఆశీస్సులను పొందారు.

# ఆర్.వో.ఎఫ్.ఆర్ పట్టాలిస్తున్నదీ రైతు భరోసా ఇస్తున్నదీ రాష్ట్ర ప్రభుత్వమే

## - పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



**చింతపల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనుల పక్షాన నిలిచారని అందుకే పోడు వ్యవసాయం చేసుకునే వారికి ఆర్ వై ఎఫ్ ఆర్ పట్టాలిస్తున్నదీ ఆ పట్టాలకు రైతు భరోసా ఇస్తున్నది కూడా రాష్ట్ర ప్రభుత్వమేనని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పునరుద్ఘాటించారు. పీఎం కిసాన్-వైయస్సార్ రైతు భరోసా కింద రూ.13,500 ఏటా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇస్తున్నాయని కానీ ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలకు వైయస్సార్ రైతు భరోసా ఇస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమేనని ఆమె స్పష్టం చేశారు. చింతపల్లి మండలానికి 220 డీకేటీ పట్టాలు మంజూరు అయితే వాటిలో మంగళవారం తాజంగి గ్రామంలో లంబసింగి, కిటుముల, తాజంగి గ్రామాలకు చెందిన రైతులకు ఈ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే గిరిజన బతుకుల్లో వెలుగులు వచ్చాయని చెప్పారు. ఎంతోకాలంగా మనం దున్నుకునే భూమి మనకే దక్కాలని చేస్తున్న పోరాటం ఏన్నో ఏళ్ల తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాత్రమే సాధ్యమైందన్నారు. గిరిజన పోరాటాలన్నీ భూమికోసం భుక్తి కోసం జరిగినవేనని ఏ ప్రభుత్వాలు ఆ పోరాట ఆశయాలను నెరవేర్చలేకపోయానని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఒక్కరే గిరిజన పోరాట యోధుల ఆశయాలకు, కలలకు వాస్తవ రూపాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు, పండు పడాల్, గాం మల్లుదొర, గాంగంటందొర వంటి గిరిజన పోరాటయోధులంతా దేనికోసమైతే పోరాడారో ఆ పోరాట ఫలాలను ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన బిడ్డలకు అందించగలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, చింతపల్లి ఎంపీటీసీ పద్మ, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వల్లి, తాజంగి సర్పంచ్ మహేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ రవి, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, ఎంపీటీసీ వనుము పద్మ, సీనియర్ నాయకులు అంగదరావు, సదాశివా, రఘునాథ్, నూకరాజు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ లబ్ధిదారులు జగన్‌కు అండగా నిలవాలి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

## - పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



**చింతపల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం అంజలి శనివారం గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 32 సంక్షేమ పథకాల రూపంలో ఆ గ్రామ పంచాయితీ పరిధిలో లబ్ధిదారులకు అందించిన వివరాలతో కూడిన పట్టిక బోర్డును మా నమ్మకం నువ్వే జగన్ పేరిట ప్రారంభించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెద్దలతో జరిగిన సమావేశంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి పాలన వ్యత్యాసాలను ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి పేదల కళ్ళల్లో ఆనందం చూడడం కోసం నిరంతరం తపన పడుతూనే ఉన్నారన్నారు. 32 సంక్షేమ పథకాల రూపంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సహకారం అందిస్తున్నారన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్య రంగాలను అందుబాటులో తీసుకొచ్చినటువంటి ఘనత సీఎం జగన్ అన్నారు. మేలు జరిగితేనే తనకు ఓటెయ్యండి అని చెబుతున్న దమ్మున్న నాయకుడు జగన్ అని సంక్షేమ ఫలాలు ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిని చేయాలని అభ్యర్థించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో చేసిన మేలును ప్రతి ఒక్కరికీ వివరించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి గారిని ఆశీర్వదించేలా చైతన్యపరచాలన్నారు. తన, మన భేదం లేకుండా ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే జరిగే అభివృద్ధి లేకపోతే జరగబోయే నష్టాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి మరియు వైస్ ఎంపీపీ వెంగళరావు, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, ఎంపీపీ కోరాబు అనుషాదేవి, ఎంపీటీసీ బాబురావు, సర్పంచ్ బోండా సింహాచలం, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మోరి రవి, ఎంపిటిసి పద్మ, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వలి, , కిముడు సింహాచలం కిముడు రామలింగం, వార్డు సభ్యులు జరుగుడు బాబురావు, లోచలి బాబురావు, కిముడు లక్ష్మణరావు, సాగిన సింహాచలం, సాగిన వరలక్ష్మి, గడుతూరి కొండబాబు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## రామయమ్మకు సేఫ్ డెలివరీ ఛాంపియన్స్ సర్టిఫికెట్



**అరకులోయ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** అరకులోయ ఏపీ వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ వైద్యాలయంలో నర్సింగ్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న బి. రామయమ్మకు" సేఫ్ డెలివరీ ఛాంపియన్స్ సర్టిఫికెట్ "లభించింది. సురక్షిత ప్రసవం పై విశిష్ట సేవలందించి మెరుగైన పనితీరును కనబరచడం పట్ల నర్సింగ్ సూపరింటెండెంట్ కు యూనిసెఫ్ సిఈవో" సేఫ్ డెలివరీ ఛాంపియన్స్ సర్టిఫికెట్" ను అందజేశారు. మెటర్నటీ ఫౌండేషన్ డెన్మార్క్, యూనివర్సిటీ ఆఫ్ సౌత్ డెన్మార్క్, యూనివర్సిటీ ఆఫ్ కోపెన్ హాగన్ నుంచి ధ్రువీకరణ పత్రం పొంది కోపెన్ హాగన్ విశ్వవిద్యాలయం, ఉత్తమ గ్లోబల్ విశ్వవిద్యాలయంలో 42వ స్థానంలో ఉండడం పట్ల అరకులోయ మెడికల్ సూపరింటెండెంట్, నర్సింగ్ సూపరింటెడెంట్, వైద్య సిబ్బందికి అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ మంగళవారం అభినందించారు. సురక్షిత డెలివరీ యాప్ లో పూర్తిస్థాయిలో శిక్షణ పొంది యూనిసెఫ్ సిఈఓ చేతుల మీదుగా సేఫ్ డెలివరీ ఛాంపియన్స్ సర్టిఫికెట్ అందుకున్న నర్సింగ్ సూపరింటెండెంట్ బి. రామయమ్మకు శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా అరకులోయ వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ వైద్యాలయానికి పేరు, ప్రతిష్టలు, గుర్తింపు తెచ్చి పెట్టిన నర్సింగ్ సూపరింటెండెంట్ సేవలను శాసనసభ్యుడు ఈ సందర్భంగా కొనియాడారు. పనితీరు ప్రకారంగా ర్యాంక్ ఇచ్చిన యూనిసెఫ్, నేషనల్ హెల్త్ మిషన్, ఏఎస్ సి ఐ బృందానికి నర్సింగ్ సూపరిండెండెంట్ రామయమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ వైద్యాలయం ప్రత్యేక వైద్య నిపుణులు నాయక్, శ్రీహరి, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు అరికట్టేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** నేరాలను అరికట్టేందుకు పోలీసు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భముగా యస్ పి విక్రాంత్ పాటిల్ ముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ లోని ఎస్ హెచ్ ఓ, రైటర్, కంప్యూటర్, సిబ్బంది గదులను మరియు కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదులు, స్టేషన్ యొక్క చుట్టుపక్కల పరిసర ప్రాంతలను పరిశీలించా రు.అనంతరం పెండింగ్ లో ఉన్న కేసులను,మరియు క్రైమ్ రికార్డులను, కేసుల నమోదు, కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తు,రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లు, స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, కోర్ట్ కు సంబంధించిన రికార్డ్స్ మరియు ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు . కేసులలో దర్యాప్తు జరుగు తున్న విధానం, పురోగతి గూర్చి ఆరా తీసి, సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధి విధానాలపై దిశానిర్దేశం చేశారు.అను మానాస్పద మరణాలు, ఆత్మహత్యల కేసులలో లోతుగా, సాంకేతికత ఆధారంగా అన్ని కోణాలలో దర్యాప్తు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లాక్ స్పాట్ లలో స్టాపర్ లను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు జాగ్రత్తగా ఉండేలా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి వాహనతనిఖీలు నిర్వహించాలని మరియు ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం జరగకుండా రాకపోకలు జరగాలని ఆదేశాలు జారీచేశారు.అక్రమ నాటు సారా తయారీ,రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఫోర్స్మెంట్ వర్క్ (డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్) ఎక్కువగా నమోదు చేయాలని. అదే విధంగా స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, స్థానిక ఎస్.ఐ ఎం రాజేష్ ,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో చెరువుల్లో చేప పిల్లలు విడుదల



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని చెరువుల్లో పార్వతీపురం మన్యం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మత్స్యకార దినోత్సవం సందర్భంగా చేప పిల్లలను విడుదల చేశారు. ఈ మేరకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు ఆ గ్రామాల్లోని చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేశారు. ఈమేరకు మండల పరిధిలోని దలాయివలస గ్రామంలోని కొంకమయ్య చెరువు, ఉల్లిభద్ర గ్రామంలోని తామర చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులతో పాటు మత్స్య సహకార సంఘం నాయకులు దాసరి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.భీమవరంలో తాగునీటి చేతిబోరు వేయించిన విశాఖ డైరీ డైరెక్టర్



**బుచ్చయ్యపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో ఆర్ భీమవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ అమ్మి నాయుడు మరియు గ్రామ వైయస్సార్సీపి నాయకుల కోరిక మేరకు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాలతో విశాఖ డైరీ నిధులతో విశాఖ డైరీ డైరెక్టర్ గేదేల సత్యనారాయణ తాగునీటి చేతి బోరు వేయించడం జరిగింది. ఈ తాగునీటి బోరు ను గ్రామ సర్పంచ్ అమ్మి నాయుడు, వైస్ ఎంపీపీ గొంపా చిన్నబాబు, మండల సర్పంచ్లు ఫోరం అధ్యక్షులు మరిసా నాని ల చేతుల మీదగా ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ దంపతులు విశాఖ డైరీ డైరెక్టర్ సత్యనారాయణ ను సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు మండల సంఘం అధ్యక్షులు ముచ్చకర్ల అప్పారావు, ఎల్ సింగవరం సర్పంచ్ వేపాడ మధు, చిన్న భీమవరం వైఎస్ఆర్సీపీ నాయకులు, అలాగే మండలంలో ఉన్న పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డి నారాయణరావు జ్ఞాపకార్థం హరిపాలెం హైస్కూల్లో క్రీడా సామాగ్రి పంపిణీ



అచ్యుతాపురం, నవంబర్ 21, మేజర్‌న్యూస్: గతంలో హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాస్టారుగా పనిచేసిన స్వర్గీయ అంకిరెడ్డి నారాయణ రావు మాస్టారు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సతీమణి వీరామణి ,కుమార్తె జ్యోతి హరిపాలెం హైస్కూల్లో సుమారు 6000 రూపాయలు విలువ గల క్రీడా సామాగ్రి, వాలీబాల్ త్రోబాల్, క్యారమ్స్, బోర్డు నెట్టు ప్రధానోపాధ్యాయులు ఎస్ రవికి, వ్యాయామ ఉపాధ్యాయుడు ధర్మారెడ్డి రాజుకి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకి క్రీడా సమాజానికి అందజేయడం కుమార్తె జ్యోతిని అభినందించారు. అలాగే మాస్టారు సతీమణిని కూడా సాలువ కప్పిఅభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కె ఆర్ ఆర్ కుమార్, గాంధీ ,భాషా, పట్నాయ క్, అమ్మాజీ కె కుమార్ ,నూర్ నిషా, రమణి ,హైమావతి, మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ మేనేజర్ శ్రీలక్ష్మి, ఏఈ జ్యోతి శ్యామల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా పిష్ ఆంధ్ర మినీ షాపులను ప్రారంభించిన

### - ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు



**అచ్చుతాపురం, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చే సబ్సిడీ ద్వారా నిర్మించిన ఫిష్ ఆంధ్ర (మిని) షాపులను ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) చేతుల మీదగా ప్రారంభోత్సవం చేయడమైనది అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మరియు రాంబిల్లి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు మండల ఎమ్ పి పి కోన సంధ్యా బుజ్జి, దేశంశెట్టి శంకర్రావు, ఎమ్ పి టి సి లాలం రాంబాబు, నర్మల కుమార్, వడిశల శ్రీనువాసరావు,పిఏసిఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు,సర్పంచ్ లు పిన్నమరాజు వాసు రాజు, గండిబోయన బాను వెంకట్, పంచదార్ల పైడిరాజు ,ఎమ్ పి టి సి లాలం కోమ్మోజి ఈశ్వరరావు, జోగారుపు తాతబాబు, చోప్పా రాము,మత్స్యకార నాయకులు మహిళలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన తనూజ



**పాయకరావుపేట, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థిని కర్రి తనూజ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు విద్యా సంస్థల అధినేత సి. హెచ్. వి.కె.నరసింహారావు తెలిపారు.కర్నూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో విశాఖపట్నం జిల్లా తరుపున ఆడిన కర్రి తనూజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీల కు ఎంపికైంది. డిసెంబర్ మొదటి వారం లో హర్యానా రాష్ట్రం సిరసా లో జరగనున్న పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడనుంది.ఈ సందర్భంగా తనూజ మాట్లాడుతూ వరసుగా రెండవ సంవత్సరం కూడా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని,తమ కళాశాల నందు హ్యాండ్ బాల్ కోచ్ సురేష్ ఇస్తున్న కోచింగ్ మరియు తాను చేస్తున్న సాధన ద్వారా తనకు ఈ అవకాశం లభించిందని తెలిపింది.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ని ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## నాగవంశీయుల కార్తీక సమారాధన ఉత్సవాన్ని జయప్రదం చేయండి

### నాగవంశ సంక్షేమ సంఘం అధ్యక్షులు అవనాపు విక్రమ్



**విజయనగరం టౌన్, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** విజయనగరం నాగవంశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 10వ తేదీన రామనారాయణం దగ్గర గల తోటలో నాగవంశీయుల కార్తీక సమారాధన నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షులు అవనాపు విక్రమ్ తెలిపారు. మంగళవారం నాగవంశ సంక్షేమ సంఘ భవనం లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘ అభ్యున్నతి, సంఘం బలోపేతం చేయడానికి తీసుకున్న చర్యలను అవనాపు విక్రమ్ వివరించారు. డిసెంబర్ 10వ తేదీన జరిగే కార్తీక సమారాధన కార్యక్రమంలో నాగవంశీయులు అంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆనందోత్సాహాల మధ్య పికినిక్ జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అయ్యప్ప, శివ, భవాని భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నప్రసాదాన్ని అందిస్తామన్నారు. మహిళలకు, పెద్దలకు మరియు పిల్లలకు సంఘ భవనం నుంచి కార్తీక సమారాధన నిర్వహించే రామనారాయణం తోట వరకు ఉచిత రవాణా ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన నాగవంశీయ విద్యార్థులకు ప్రతిభ పురష్కారాలను అందిస్తామని తెలిపారు. కార్తీక వన సమారాధన (పికినిక్)లో మహిళలకు, పిల్లలు, పెద్దలకు, యువతకు వినోదాన్ని ఇచ్చే విధంగా కార్యక్రమాలను రూపొందించామని తెలిపారు. అలాగే ఇకపై నాగవంశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన నాగవంశ కుటుంబాల లో తీర్చలేని నష్టం (మరణం) సంభవిస్తే, అంతిమ సంస్కారాలకు అయ్యే ఖర్చులు సంఘం భరిస్తునందని వెల్లడించారు. నాగవంశీయులకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రతినెలా రెండవ లేదా మూడవ మంగళవారం గ్రీవియేన్స్ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అతి త్వరలోనే అంతిమ సంస్కారాల కోసం ఓ ప్రత్యేక వాహాన్ని అందుబాటులోకి తీసుకు రానున్నామని చెప్పారు. ఈ సమావేశంలో కాళ్ల గౌరి శంకర్, అవనాపు విజయ్,గాడు అప్పారావు,కంటుబుక్త శ్రీనివాసరావు,గాడు వెంకట భానోజీరావు,పోలుబోతు మోహనరావు,రాయన నారాయణరావు,నామాల సర్వేశ్వరరావు,తాలాడ సత్యారావు,డొకర శ్రీనివాసరావు, బొద్దు కృష్ణ,మద్దిల ముత్యాలు రావు,బొడ్డు వెంకట రమణబాబు, అవనాపు శ్రీనివాసరావు,బోని శంకర్ రావు,అవనాపు జనార్ధన,కాళ్ళ ఆనంద్,ముని లక్ష్మణ రావు,నాగావంశం పెద్దలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా కారులను అభినందించిన కోలగట్ల



**విజయనగరం క్రీడలు, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి 7వ ఎలైట్ పురుష మరియు మహిళల బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో నగరానికి చెందిన క్రీడాకారులు రెండు స్వర్ణ, రెండు రజిత, ఐదు కాంశ్య పథకాలను సొంతం చేసుకున్నారు. ఈరోజు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి స్వగృహానికి చేరుకున్న క్రీడాకారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలను చేకూర్చి నగరానికి క్రీడా పరంగా మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డోల మన్మథ కుమార్ మాట్లాడుతూ ఈమధ్య విశాఖపట్నంలో జరిగిన 7వ ఎలైట్ పురుష మరియు మహిళల రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో నగరానికి చెందిన 9 మంది క్రీడాకారులు వివిధ రకాల పథకాలను సాధించారని అన్నారు. జి అచ్యుతరావు, ఏ సాయి స్వర్ణ పథకాలను సాధించారన్నారు. చంద్రశేఖర్, జగదీష్ నాయుడు రజిత పథకాలను సాధించుగా, దేవకేశ్వరరావు, సుల్తానా, సుమిత్ర, రాధా, మాధురి కాంశ్య పతకాలను సాధించారన్నారు. స్వర్ణ పథకాలు సాధించిన క్రీడాకారులు ఈనెల 26వ తేదీన మేఘాలయలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గోనున్నారని చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలలో స్వర్ణాలు సాధించిన క్రీడాకారులు మరింత ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో కూడా గెలుపొందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. బాక్సింగ్ క్రీడల పట్ల కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక మక్కువ చూపుతున్నారని, గతంలో ఆయన కూడా బాక్సింగ్ క్రీడాకారుడేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు ఎస్.ఈ.రాజు, కోచ్ డి. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం టౌన్, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** నగరంలోని పలువురు లబ్ధిదారులకు 3 లక్షల 75 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అందజేశారు. హుకుంపేటకు చెందిన పోలిపల్లి లహరికి వైద్య ఖర్చుల నిమిత్తం 1,30,000, బాలాజీ నగర్ కి చెందిన పేమరాజు రమాదేవికి 1,80,000, గుంకులం గ్రామానికి చెందిన లెంక జగ్గు నాయుడు కు 65 వేల రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద వర్గాలను ఆదుకోవడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక రకాల సహాయాలను అందిస్తున్నారన్నారు. ఈరోజు 3,75,000 విలువగల చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి కింద విడుదలయ్యాయని చెప్పారు. వాటిని లబ్ధిదారులకు అందజేసామన్నారు. శాసనసభ్యునిగా ఎన్నికైన సమయం నుండి ఇప్పటివరకు సుమారు కోటి రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద విడుదలైన నిధులను పలువురు లబ్ధిదారులకు అందించానన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకంలో అనేక రోగాలను పొందుపరిచారని చెప్పారు. మెరుగైన వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లినా కూడా అందుకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. కర్ణాటక, తమిళనాడు ,తెలంగాణ వంటి రాష్ట్రాలలో కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్నప్పటికీ వాటికయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారు వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో స్థానిక నాయకుల ద్వారా విషయాన్ని తమ దృష్టికి తెచ్చిన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధికి కింద నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్పర్సన్ లెంక వరలక్ష్మి, 33 వ డివిజన్ కార్పొరేటర్ జివి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉచిత బియ్యం ఇస్తున్న మోడీ బొమ్మ ప్రతీ రేషన్ వ్యాన్‌పై ఉండాల్సిందేనని

## -భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు పిళ్ళా నవీన్ కుమార్ డిమాండ్



**గంట్యాడ, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పిళ్ళా నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం గజపతినగరం నియోజకవర్గ గంట్యాడ మండలం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేజేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి భారతీయ జనతా యువమోర్చాయ్ డిసెంబర్ 2 వరకు డెడ్ లైన్ ఇవ్వడం జరిగింది డిసెంబర్ 3 నుంచి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి ప్రతి వాహనంపై మోడీ గారి బొమ్మను ముద్రించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గజపతినగరం నియోజకవర్గ కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ గంట్యాడమండల అధ్యక్షులు కరక వెంకటరమణ సీనియర్ నాయకులు అల్లూర్ రామకృష్ణజిల్లా సెక్రెటరీ మధ్య రమేష్ యువ మోర్చా జిల్లా సెక్రెటరీ పల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.